


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం

శ్రీ సత్యసాయి

బుధవారం, 03 సెప్టెంబరు 2025


పేజీలు 18


## కదిరిలో వైభవంగా

బై.. బై.. గణేష్ అంటూ..
గణనాథుడికి వీడ్కోలు..

## వినాయక నిమజ్జన

# శోభాయాత్ర



- లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ విఘ్నేశ్వరుని వాహనాన్ని లాగిన ఎమ్మెల్యే కందికుంట, మాజీ ఎమ్మెల్యే ఎమ్మెస్
- బందోబస్తు చర్యలను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ
- కదిరి డిఎస్పి ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు
- వినాయకులను తనివి తీరా చూసి మురిసి పోయిన పట్టణవాసం
- కేరళ వాయిద్యాలు, డిజేలు, డ్రమ్స్ వాయిద్యాల నడుమ కొనసాగిన శోభాయాత్ర ర్యాలీ
- మహిళల డ్యాన్స్ లు • కర్రావులకుంటలో గణనాథ నిమజ్జన వేడుకలు



శ్రీ సత్యసాయిజిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : వినాయక చవితి పండుగను పురస్కరించుకొని కదిరి పట్టణంలో వివిధ వీధుల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ ప్రతిమల నిమజ్జనం ఏడవ రోజు ( మంగళవారం) అత్యంత వైభవంగా వేలాదిమంది భక్తులు తిలకిస్తూ.. వినాయక శోభాయాత్ర ర్యాలీ కొనసాగింది. మొదటగా పట్టణంలోని శ్రీమద్ ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన శ్రీ విఘ్నేశ్వరుడి విగ్రహ ప్రతిమను రైల్వే స్టేషన్ వద్దకు తీసుకు వచ్చారు. ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు, కొట్టి హారతులు పడుతూ వినాయక విగ్రహ ప్రతిమల ఊరేగింపు

మిగతా 5లో



### జిల్లాలో జరిగిన సంక్షేమ అభివృద్ధికి

## సంబంధించి సక్సెస్ స్టోరీలు చేయాలి..

**జిల్లాలో ఎక్కడ కూడా బీడు భూములు ఉండకూడదు..**

**ప్రభుత్వ సంక్షేమ పథకాల పై గ్రామీణ ప్రాంతాల్లో ని ప్రజలకు పూర్తి అవగాహన కలిగించాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,వి.ఐ. ఏ.ఎస్.**

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : సహాయక సభ్యులు మరియు రైతు సంఘా సభ్యులకు సుస్థిరమైన జీవనోపాధి, స్థిరమైన ఆదాయం వచ్చేలా ప్రైమరీ సెక్టార్ శాఖల అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హల్ నందు జిల్లా ప్రోజెక్టు మేనేజర్ వి.లక్ష్మ నాయక్, పిడిడిఆర్డీఏ. శైలజ, జిల్లా వ్యవసాయ వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ,పశుసంవర్ధక శాఖ జెడి,ఉద్యాన శాఖల అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కన్వర్జెన్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సభ్యులైన మహిళలు మరియు రైతు సంఘా సభ్యులైన రైతుల కు సుస్థిరమైన జీవనోపాధి,స్థిరమైన ఆదాయం వచ్చేలా ప్రైమరీ సెక్టార్ శాఖల కు సంబంధించిన

మిగతా 2లో

### గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ చొరవతో

# అభివృద్ధిలో పామిడి

**ఒక ఏడాదిలోనే మారిన పల్లెల రూపురేఖలు**

**విరివిగా నిధులు మంజూరు చేసిన రాష్ట్ర సర్కారూ**

**గ్రామీణ ప్రాంతాల్లో గణనీయమైన మార్పు.. ప్రజలకు చేరువైన ప్రభుత్వ వైద్యం**

**నిరంతరం ప్రజాసేవలో గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్**




పామిడి, మేజర్ న్యూస్ : పామిడి మండలం అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్ముమనూరు ఈశ్వర్ చొరవ తో రూపురేఖలు మార్చుకుంటున్నది. కోట్లాది రూపా యల నిధులతో గ్రామాలన్నీ ప్రగతి బాట పట్టాయి. గత ప్రభుత్వం లోఅభివృద్ధికి నోచుకోని పల్లెలు సీఎం నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో సుస్థిర అభివృద్ధిని సాధించాయి. గుంతకల్లు నియోజకవర్గంలో అందుబాటులోకి గురుకులాలు, మోడల్ స్కూళ్లు రహదారులు, వంతెనల నిర్మాణంతో తీరిన తిప్పలు గుంతకల్ నియోజకవర్గంలో ప్రగతి పరుగులు పెడుతున్నదని ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి సర్కారు అందిస్తున్న సహకారం, నిధులతో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధిలో దూసుకెళుతున్నది. గతంలో వైసిపి పాలకుల నిర్లక్ష్యంతో వెనుకబడిన ఈ ప్రాంతం, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మునూరు ఈశ్వర్ చొరవ తో కావాల్సిన మౌళిక వసతులను సమకూర్చుకుంటున్నది. వైద్య, విద్య, రవాణా, సాగునీరు, వ్యవసాయంలో గణనీయమైన మార్పును సాధించింది. వానకాలమొస్తే రాకపోకలకు ఇబ్బందులు పడ్డ జనం, నేడు అందుబాటులోకి వచ్చిన రోడ్లు, వంతె నలపై ప్రయాణం సాఫీగా కొనసాగిస్తున్నది. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, చేపట్టిన కార్యక్రమా లతో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. గత ఐదుఏండ్లలో అభివ్రుద్ధి శూన్యం ఏడాది పాలనలో తమ గ్రామాల రూపురేఖలు మారాయని ప్రజానీకం ముక్తకంఠంతో చెబుతున్నది. పేద విద్యార్థుల చదువుల కోసం పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తున్నది. ఇందులో భాగంగా తల్లికి వందనం పథకం ద్వారా నియోజక వర్గంలోని వేల మంది విద్యార్థులు బడి బాట పట్టారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గెలిచిన తర్వాత మండల డెవలప్మెంట్ పనులు మొదటిగా రైతే రాజు దేశానికి వెన్నెముక లాంటి వారు రైతులు అనే ఉద్దేశంతో మొట్టమొదటిగా మండలంలో గోకుల షెడ్లు మండల స్థాయిలో 70 షెడ్లతో కార్యక్రమం చేపట్టారు అలాగే కత్తిరిమల టు కొత్తపల్లి 10 కోట్లు బ్రిడ్జ్ చేపట్టారు. అలాగే మండలంలో సిసి రోడ్స్ మూడు కోట్ల 50 లక్షలతో రోడ్లు సస్యశ్యామలం చేశారు. మురికి కాలువలను డ్రైనేజ్ సమస్య ఉండకూడదని 60లక్షలు రూపాయలతో డ్రైనేజ్ సమస్య తీర్చారు. హెచ్ ఎల్ సి లెఫ్ట్ కెనాల్ జంగల్ క్లియరెన్స్ వర్కు కోటి రూపాయలుతో వర్క్ చేపట్టారు. కేజీబీవీ హాస్టల్ కోసం 80 లక్షల రూపాయలు పనులు చేపట్టారు అలాగే డిగ్రీ కాలేజ్ కోసం ప్రపోజల్ పెట్టగా కాలేజ్ కి సంబంధించి ఎక్కడ ప్లేస్ ఉందని అడగ మూడున్నర ఎకరాతో కలెక్టర్కు ఆర్డీవోకు పంపడం జరిగింది. ఇలాగే చెప్పుకుంటూ పోతే ఎన్నో పనులు ఉన్నాయి. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మునుఈశ్వర్ చేపట్టిన పనులు మరెన్నో ఉన్నాయి.



## పెన్షన్ల కోసం వృద్ధుల అగచాట్లు

**మొదటిరోజు పింఛన్లు అందకపోవడంతో సచివాలయం వద్ద నిరీక్షణ**



రాప్తాడు మేజర్ న్యూస్ : సాంకేతిక సమస్యతోనో లేక సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం తోను మొదటిరోజు పెన్షన్లు అందకపోవడంతో వృద్ధులు మంగళవారం సచివాలయాల వద్ద నిరీక్షించే పరిస్థితి మండలంలో చోటు చేసుకుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సామాజిక పెన్షన్లను లబ్ధిదారుల ఇంటి వద్దకే వెల్లి పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఒకటవ తేదీన ప్రతినెల నిర్వహిస్తోంది కానీ కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యంతో సక్రమంగా పంపిణీ చేయకపోవడంతో వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడుతున్న సంఘటనలు అక్కడక్కడ చోటు చేసుకుంటున్నాయి మండల కేంద్రంలో నడవలేని వృద్ధురాలు మొదటిరోజు పింఛన్లు అందకపోవడం తో మరొకరి సాయంతో రెండవ రోజు సచివాలయానికి వచ్చి తీసుకోవలసిన పరిస్థితి వచ్చింది. దీంతో కొంతమంది పెన్షన్ దారులు అసహనం వ్యక్తం చేశారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇంటి వద్దకే పెన్షన్లు వృద్ధులకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని చర్చించుకుంటున్నారు

## డాక్టర్ వైయస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మా మదిలో పదిలం

**మహోన్నత వ్యక్తి డాక్టర్ వైయస్సార్**

**వర్ధంతి సభలో పలువురు వైసిపి నాయకులు**

**దివంగత నేత డాక్టర్ వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమంలో అభిమానులు**



ఆత్మకూరు మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు నేటికీ పేద బడుగు వర్గాల ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయా యని ఆత్మకూరు మండలం వైయస్సార్సీపీ నాయకులు వ్యాఖ్యానించారు. మంగళవారం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో ప్రారంభించిన, ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకం, ప్రాణాపాయ స్థితిలోనున్న ప్రమాద బారిన పడ్డ బాధితులను, తీవ్ర అనారోగ్య బాధితులను త్వరగా వైద్య సేవలు అందించేందుకు నేలకొల్పిన 108 వాహన పథకం, గర్భిణీలకు, బాలింతలకు, పల్లెలకు సైతం వెళ్లి వైద్య సేవలు అందించేందుకు నెలకొల్పిన 104 వాహన సదుపాయం ఇలాంటి ఎన్నో పథకాలు నేటికీ పేద ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచాయని మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ జే బాలపోతన్న పేర్కొన్నారు. వర్ధంతి కార్యక్రమం లో ఎంపీపీ హేమలత, మేజర్ పంచాయతీ సర్పంచ్ ఎగ్గిడి వరలక్ష్మి, వై సర్పంచులు సద్దుల శివారెడ్డి, నాగభూషణరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, బందూక మధుసూదన్, దాబా మల్లన్న, మాజీ డీలర్ సోమశేఖర్, దామోదర్, షావుకారు ఆంజనేయులు, కురుబ పెదయ్య , బోయ శ్రీధర్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, యువకులు మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా వైఎస్సార్ 16వ వర్ధంతి

**- సేవా కార్యక్రమాలతో ఘన నివాళి**



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మహానేత డా. వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్నారై కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి పాల్గొన్నారు.ముఖ్య అతిథిగా రాష్ట్ర పార్టీ సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్సీపీ శ్రేణులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పేద మహిళలకు బట్టల పంపిణీ, రక్తదాన శిబిరం, వికలాంగులకు త్రిచక్ర వాహనాల పంపిణీ, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "వైఎస్సార్ సేవా భావన ప్రతి ఒక్కరి హృదయంలో నిత్యం నిలిచిపోయింది. ఆయన చూపిన మార్గంలో పేదలకు సేవ చేయడం బాధ్యత అన్నారు. "వైఎస్సార్ ఆశయాలను కొనసాగించడం గర్వకారణం" అన్నారు.పార్టీ నాయకులు వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను కొనసాగే విధంగా ప్రజా సేవలో ముందుకు సాగాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. "వైఎస్సార్ బ్రతికే ఉన్నారు ప్రజల గుండెల్లో, సేవల రూపంలో" అని పేర్కొన్నారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి బాటలో నడుస్తూ ప్రజల సేవలో నిరంతరం కృషి చేస్తున్నారన్నారని కొనియాడారు.

## రైతుల గోడౌన్ ప్రారంభోత్సవం

**- హాజరుకానున్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్**

తాడిపత్రి, మేజర్ న్యూస్: పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందు తాడిపత్రి రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ లోని రూమ్ నెం 37లో గోడౌన్ ని నేడు బుధవారం ఉ9గం ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి హాజరై ప్రారంభించనున్నట్లు డైరెక్టర్లు జనార్దన్ నాయుడు, సూర్య ప్రకాశ్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.





## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

**భారీగా తరలివచ్చి నివాళులర్పించిన వైసీపీ నాయకులు**

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : దివంగత నేత, పేద ప్రజల చప్పుడు వింటే గుండె తడుక్కుపోయే నాయకుడు ఆయనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి ఆదేశాల మేరకు హీరేహాళ్ మండల వైసీపీ నాయకులు ఘనంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి భౌతికంగా దూరమైన పెద ప్రజల గుండెల్లో నిలిచే విధంగా సంక్షేమ కార్యక్రమాలు అందించిన నాయకుడిగా వైయస్సార్ కు గుర్తింపుదున్నారు.. మండల కేంద్రంలో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన తర్వాత ప్రభుత్వ పిహెచ్సిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు.. అనంతరం సోమలాపురం సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి భోజరాజ్ నాయక్ మాట్లాడుతూ ఎవరి పేరు చెప్తే సంక్షేమ పథకాలు ఇప్పటికీ అమలు అవుతున్నాయో ఆయనే వైయస్సార్ అని ఆయన చేసిన సంక్షేమ పథకాలను కొనియాడారు... ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి భోజరాజు నాయక్, సోమలాపురం సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, మైనార్టీ నాయకుడు రామ్ తుల్లా, సీనియర్ నాయకులు సింగాడి జగదీష్, బీసీ సెల్ తాలూకా అధ్యక్షుడు తొండా వెంకటేశులు, బూత్ కమిటీ అధ్యక్షుడు అంజిరెడ్డి, వైస్ ఎంపీపీ బళ్లారి లింగప్ప, సర్పంచ్ మల్లికార్జున, కరిడి మల్లికార్జున, సింగాడి మంజునాథ్, జిల్లా యువజన కార్యదర్శి మంజునాథ్, జయరాం రెడ్డి, ఓబులాపురం విజయ్ గౌడ, శివారెడ్డి, పూజారి రామన్న, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏపీ డిప్యూటీ సీఎం కళ్యాణ్ జన్మదిన వేడుకలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోను పంచాయతీ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు, జనసేనాని కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ, ప్రజలకు ఎంతో మేలుచేయాలని, పవన్ కళ్యాణ్ తీసుకున్న శాఖలలో ఆయన ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామాల అభివృద్ధి దిశగా అడుగులు వేయడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు శుభ పరిణామం అని జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ ను కొనియాడారు. ఈ జన్మదిన వేడుకలలో మండల జనసేన అధ్యక్షులు కాశంశెట్టి సుధీర్, పంచాయితీ కార్యదర్శి శివరంజని, గ్రామ సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ భార్గవి, వెంకటనారాయణ, సర్వేయర్ వినోద్ కుమార్, హౌసింగ్ ఏఈ కుమారస్వామి, మహిళా పోలీస్ ఫక్రుని, ఏఎన్ఎం కోమలమ్మ, కమ్మర శేఖర్, జనసైనికులు మహేష్,అభి, భువన తేజ్ నాయక్, గుండు నాయక్, ఆంజనేయులు, గోపాల్ నాయక్, గోవిందు, మహేష్, వన్నూరుస్వామి, చంద్రనాయక్, గణేష్, స్వచ్ఛ భారత్ శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

## జన హృదయ నేత వైయస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళులు అర్పించిన : ఎంపీపీ నారాయణరెడ్డి



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా కూడేరు మండల ఎంపీపీ నారాయణరెడ్డి, కూడేరు మండలం వైఎస్ఆర్సిపి నాయకులు తో కలిసి ఘనంగా వైయస్సార్ విగ్రహానికి పూల హారాలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నారాయణరెడ్డి మాట్లాడుతూ.. , "వైఎస్సార్ సేవా భావన ప్రతి ఒక్కరి హృదయంలో నిత్యం నిలిచిపోయింది. ఆయన చూపిన మార్గంలో పేదలకు సేవ చేయడం బాధ్యత అన్నారు. "వైఎస్సార్ ఆశయాలను కొనసాగించడం గర్వకారణం" అన్నారు. పార్టీ నాయకులు వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను కొనసాగే విధంగా ప్రజా సేవలో ముందుకు సాగాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. "వైఎస్సార్ బ్రతికే ఉన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ నారాయణ రెడ్డి పార్టీ మండల అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి యూత్ కన్వీనర్ బోయ కేశన్న మాజీ కన్వీనర్ కురుబ రామచంద్ర కోఆప్షన్ మెంబర్ సర్దార్ వలి కొత్త కాపు సిద్దారెడ్డి ఎస్ టి సెల్ శంకర్ నాయక్ ఎస్ సి సెల్ సంగప్ప ప్రచార అధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు రామదుర్గం క్రిష్టప్ప, బీసీ సెల్ అధ్యక్షులు దామెరళ్ల సుబ్బయ్య క్రిస్టియన్ విభాగం చితంబరి బోయ చితంబరి రచనగౌడు సర్పంచ్ ధనుంజయ అక్కులప్ప హరినాథ్ రెడ్డి నాగార్జున అవిలిగొండ చంద్రశేఖర్ నాగేశ్వర్ రెడ్డి నాగేంద్ర మరుట్ల నాగరాజు గురునాథ రెడ్డి జయప్ప ధనుంజయ నాగిరెడ్డి ఓబుళరెడ్డి వెంకటరామిరెడ్డి వేణు అంజి దేవరాజ్ గండి సంగప్ప అల్లాబకష్ పెద్దన్న సంజీవ రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాస్టర్ కుటుంబానికి రూ.30 వేలు ఆర్థిక సహాయం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సత్యసాయి జిల్లా ఒడిసి మండలంకు చెందిన రెవరెండ్ ఫాదర్ దేవదాస్ స్వగృహంలో అనంతపురము డిస్ట్రిక్ట్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో వాక్య పరిచర్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు , సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్ , జాయింట్ సెక్రెటరీ పాస్టర్. వి. మనష్షే , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. జహంగీర్ జాషువా , పాస్టర్ ఫిలిప్ కుటుంబ ఆదరణ కోసం ప్రార్థించారు. అనంతరం దేవదాస్ కుటుంబానికి పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున రూ. 30 వేలు ఆర్థిక సహాయము అందజేశారు. ఆర్థికంగా సహకరించిన అసోసియేషన్ సభ్యులందరికీ నాగరాజు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చదువుకున్న పాఠశాలకు "బడి రుణం" తీర్చుకున్న పూర్వ విద్యార్థి ఎంఈఓ మల్లారెడ్డి




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల విద్యాశాఖ అధికారి 1 మరియు గుత్తి డివైఈఓ మల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి తాను చదువుకున్న పాఠశాల "బడి రుణం" తీర్చుకోవాలని ఉద్దేశంతో గత సంవత్సరం నుండి 100శాతం పాఠశాలలు హాజరు శాతం ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు 6 నుంచి 10 వరకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నారు. ఆగస్టు నెల 6 నుండి 10వ తరగతి వరకు 100శాతం పాఠశాలకు హాజరైనటువంటి 66 మంది విద్యార్థులకు ఈ నెలలో జరిగిన ఫార్మేటివ్ అసెస్మెంట్ వన్( 1) పరీక్షలలో మొదటి మూడు స్థానాలు సాధించిన 32మంది విద్యార్థులకు బహుమతులను ప్రధానోపాధ్యాయులు మల్లెల వెంకట ప్రసాద్ చేతుల మీదుగా విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ మన పాఠశాల పూర్వ విద్యార్థి మల్లారెడ్డి (ఎంఈఓ) తను చదువుకున్న పాఠశాల బడి రుణం తీర్చుకోవాలని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇలాంటి ప్రోత్సాహకాలతో విద్యార్థుల హాజరు శాతం పెంచి విద్యార్థులు పాఠశాల వైపు ఆకర్షితులై తమ పఠన శక్తిని పెంచుకొని చదువు పట్ల ఆసక్తిని కలిగి రాబోవు రోజుల్లో ఉత్తమ విద్యార్థులుగా భావి, భారత పౌరులుగా మన పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, ఈ సహాయ సహకారం చేస్తున్నటువంటి మల్లారెడ్డి కీర్తి ప్రతిష్టలు తీసుకుని వస్తారన్నారు. పూర్వ విద్యార్థి మల్లారెడ్డి డివైఈఓకి పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ రుద్రయ్య, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.






# సర్వసభ్య సమావేశానికి పలువురు ప్రజా ప్రతినిధులు డుమ్మా..!

### ప్రజా సమస్యలు అంటే వీరికి అంత అలుసా...!

### ముగిసిన మండల సర్వసభ్య సమావేశం

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల సాధారణ సర్వసభ్య సమావేశం ముగిసింది. అయితే ప్రజా సమస్యలపై, రైతు సమస్యలపై,గ్రామాల అభివృద్ధిపై చర్చ జరిగే ఈ సమావేశానికి ముఖ్య ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో గైర్హాజరవడం పై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. శింగనమల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశం మందిరంలో ఎంపీపీ యోగేశ్వరి,ఎంపీడీఓ భాస్కర్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశంనకు పలువురు ఎంపీటీసీలు, పలువురు సర్పంచులు,వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ముఖ్యంగా ఎక్కువ శాతం మంది సర్పంచులు, మరి కొంతమంది ఎంపీటీసీ సభ్యులు మండల సర్వసభ్య సమావేశంనకు గైర్హాజరయ్యారు. ఈ సమావేశంలో శింగనమల మండలంను కరువు మండలంగా ప్రకటించాలన తీర్మానం చేయడం జరిగింది. తీర్మానంను అందరు బలపరచడం జరిగింది. ఇలాంటి ముఖ్య సమావేశంనకు చాలా మంది సర్పంచులు,ఎంపిటిసి సభ్యులు గైర్హాజర్ కావడంపై మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శింగనమల మండలంను కరువు మండలంగా ప్రకటిస్తే మండల ప్రజలతో పాటు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అలాంటి సమావేశంనకు మేము ఎన్నుకున్న సర్పంచులు,ఎంపిటిసి సభ్యులు,జెడ్పిటిసి సభ్యురాలు గైర్హాజర్ కావడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కనీసం మండల సర్వసభ్య సమావేశంనకు హాజరు కాలేనటువంటి వారిని మేమంతా ఓట్లు వేసి గెలిపించుకున్నామా అనే రీతిలో వారి బాధను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వచ్చే సర్వసభ్య సమావేశంనకైనా ప్రజాప్రతినిధులు అందరూ హాజరై ప్రజా సమస్యలు, మండల సమస్యలు పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజానిధులు మాట్లాడుతూ సర్వసభ్య సమావేశం సమాచారం అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మరీ ముఖ్యంగా గతంలో మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో నెలకొన్న సమస్యలను,రైతుల సమస్యలను గ్రామాల అభివృద్ధి కోసం చేసిన తీర్మానాలను అధికారులు ఇప్పటి వరకు పరిష్కరించలేదని అటువంటప్పుడు ఏన్ని సమావేశాలకు వెళ్ళినా ఏటువంటి ప్రయోజనం లేకపోవడంతోనే సర్వసభ్య సమావేశాలకు వెళ్ళలేదని తెలియజేస్తున్నారు.

ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ విజయా,సీడీపీఓ లలిత,సొసైటీ బ్యాంక్ ఛైర్మెన్ గుర్రం లక్ష్మీనారాయణ, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యం. ఆదినారాయణ, ఏఓ అన్వేష్ కుమార్, హెచ్ ఓ శైలజా, ఎంఈఓ నరసింహరాజు, ఏపీఓ భాగ్యలక్ష్మి,ఆర్ఐ భాను,డాక్టర్ శంకర్ నాయక్, డాక్టర్ కిరణ్ రెడ్డి, ఎంపీటీసీలు ఉమాదేవి,రఘునాథ్ రెడ్డి, మురార్జీ,సన్న బయన్న, కోఅప్షన్ సభ్యులు ఆలీభాషా,సర్పంచులు దేగల లలితమ్మ, నాగమునెమ్మ, గుజ్జల వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు..

**జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి, స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ భవాని రవికుమార్ ఆధ్వర్యంలో సంబరాలు, సేవ కార్యక్రమాలు**

**పారిశుద్ధ్య కార్మికులకు చీరలు, దుస్తులు పంపిణీ..**

**ఆసుపత్రి ఆవరణలో దుప్పట్లు వితరణ..**







**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరుగుతున్నాయి. మంగళవారం జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి, స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ భవాని రవికుమార్ ఆధ్వర్యంలో సంబరాలు, సేవ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు. స్థానిక భవాని కార్యాలయంలో పెద్ద సంఖ్యలో జనసైనికులు, వీర మహిళలు హాజరు కాగా పారిశుద్ధ్య కార్మికుల నడుమ భారీ కేక్ కట్ చేశారు. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో భవాని రవికుమా ర్ ఆధ్వర్యంలో సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మరామ్, ఆర్ ఎం ఓ డాక్టర్ హేమలత చేతుల మీదుగా అనంతపురం సర్వజన ఆస్పత్రి పారిశుద్ధ్య కార్మికులైన 250 మంది మహిళలకు చీరలు, పురుషులకు దుస్తులు పంపిణీ చేశారు. అలాగే ఆస్పత్రి ఆవరణంలో రోగుల సహాయకులకు చలి తీవ్రత నేపథ్యంలో భవాని రవికుమార్ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భవాని రవికుమార్ మాట్లాడుతూ... జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని అభిలాషించారు. మా అధినేత పిలుపుమేరకు క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పునర్కితమవుతామని భవాని ఉద్ఘాటించారు. అంతకుముందు జన్మదిన శుభాకాంక్షలు డిప్యూటీ సీఎం సార్ నినాదాలు హోరెత్తాయి. కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి అంగడి చలపతి, గల్లా హర్ష, వెంకటనారాయణ, హుస్సేన్, జగదీష్, చోటు, దరాజ్ భాష, జెకె రమేష్, సురేష్, షామీర్, నాగేంద్ర, బాబావలి, వరుణ్, శివారెడ్డి, చిన్న, విజయ్, మాధవ్, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు శైలజ, శరణ్య, మంజుల, విజయలక్ష్మి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# రమణ రాయల్, లాల్ స్వామి రాయల్ ఆధ్వర్యంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు.. వృద్ధుల నడుమ కేక్ కటింగ్ భోజనాలు పంపిణీ**





**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనసేన నగర కార్యదర్శులు వల్లంశెట్టి రమణా రాయల్, కుంకాల లాల్ స్వామి రాయల్ ఆధ్వర్యంలో నారాయణపురం పంచాయతీలో జనసేన రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా పవన్ కళ్యాణ్ ఇష్ట దైవమైన ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు పవన్ కళ్యాణ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని, మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆశీర్వచనాలు పలికారు. నారాయణపురం లో జెండా ఎగురవేసి స్థానికులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. అలాగే వినాయక స్వామి దేవాలయం వద్ద వృద్ధులతో కేక్ కట్ చేయించి వారికి భోజనాలు పంపిణీ చేశారు. పవన్ కళ్యాణ్ ఆదేశాలే శిరోధార్యంగా జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని రమణా రాయల్, లాల్ స్వామి రాయల్ అన్నారు. కార్యక్రమంలో అరటికాయల రామంజి, లక్ష్మన్న, శ్రీకాంత్, వీర మహిళలు వల్లంశెట్టి శోభ, వీర మహిళ అనసూయమ్మ, వల్లం శెట్టి లలిత, వల్లం శెట్టి కళావతి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపప్పూరు మండలంలో ఎమ్మెల్యే జేసీ పర్యటన



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి నియోజకవర్గం పరిధిలోని పెద్దపప్పూరు మండలంలో ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి నేడు బుధవారం పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి. పర్యటనలో భాగంగా మండల పరిధిలోని అమ్మలదిన్నె గ్రామంలో ఉ:10గం లకు ఏర్పాటుచేసిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొంటారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పై అధికారులతో కలిసి చర్చిస్తారు. కావున ఈ కార్యక్రమానికి పెద్దపప్పూరు మండల కూటమి నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# వైద్య, ఆరోగ్య సిబ్బందికి సీవైటీబీ టెస్టింగ్



**పామిడి, రూరల్ మేజర్ న్యూస్ :** మండలంలోని ఎద్దులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్య, ఆరోగ్య సిబ్బందికి పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ సీవై టీబీ టెస్టింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టీబీ వ్యాధి క్రిములు శరీరంలోకి ప్రవేశించకుండానే తగిన చికిత్సను అందజేసి టీబీ బారిన పడకుండా కాపాడేందుకు సీవైటీబీ టెస్టింగ్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఎన్ఎంలు, ఆశావర్కర్లు, సూపర్వైజర్లకు ఈ టెస్టింగ్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్వైజర్ సున్నీర్ బాషా, హెల్త్ సూపర్వైజర్లు శ్రీరామిరెడ్డి, సుధాకర్, ఏఎన్ఎం లు సూర్యకళ, తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 11న అనంతపురం రూరల్ మండల సర్వసభ్య సమావేశం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 11న గురువారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సమావేశ భవనంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పి. దివాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపిటిసిలు, జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సకాలంలో సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు. మండల స్థాయి అధికారులందరూ తమ శాఖల వారీగా ప్రగతి నివేదికల 15 కాపీలను మూడు రోజులు ముందుగానే తప్పకుండా సమర్పించాలని ఎంపీడీవో తెలియజేశారు. సర్వసభ్య సమావేశానికి మండల స్థాయిలో అధికారులే స్వయంగా తప్పక హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

# వెంకటాద్రిపల్లిలో పదవి విరమణ చేసిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వెంకటాద్రి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తూపదవి విరమణ చేసిన జీవశాస్త్ర ఉప సహాయకులు రేవూరి జాన్సన్ ను ఉపాధ్యాయ బృందం పూలమాలవేసి, శాలువా తో ఘనంగా సత్కరించారు. అనంతరం తోటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా వివిధ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ, సమయపాలన పాటిస్తూ అంకితభావంతో పని చేస్తూ, ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చేలా బాధ్యత లు నిర్వహించారని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు లక్ష్మి శిరీష అధ్యక్షత వహించగా మండల విద్యాధికారి హరికృష్ణ, ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ఉపాధ్యాయులు రాఘవ, బాలాజీ, సోమశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌను పాత రెడ్డి, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు సునీల్, ఎర్రిస్వామి, రవీంద్ర, ఉమాపతి, విద్యార్థులు పాల్గొని ఘనంగా వీడ్కోలు పలికారు.

# జిల్లాలో జరిగిన సంక్షేమ అభివృద్ధికి సంబంధించి సక్సెస్ స్టోరీలు చేయాలి...

▸▸ మొదటి పేజీ తరువాయి

అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అధికారులు తమ శాఖల ద్వారా అములు పరిచే సంక్షేమ పథకాల పై పూర్తి అవగాహన కలిగి ఉండి, పట్టణ ప్రాంతాల్లో నే కాకుండా మారు మూల గ్రామాలకు వెళ్లి ప్రభుత్వము అములు పరుస్తున్న సంక్షేమ పథకాల పై ప్రజలకు పూర్తి అవగాహన కలిగించినపుడే జిల్లా యంత్రాగం పై ప్రజలలో నమ్మకం కలుగుతుందన్నారు. ఎక్కడ కూడా బీడు భూమి ఉండ కూడదని అందులో ఎదో ఒక రకమైన పంట ఉండేలా సంబంధత అధికారు లు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా అధికారులు కేర్ స్టడీ చేయాలని తెలిపారు. రైతులు ఏయే పంటలు వేశారు, పంటలు వేయని భూములో ఉద్యాన పంటలు, పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ ఏర్పాటు చేసుకునేలా డీఆర్డీఏ, పశుసంవర్ధక శాఖ, సమన్వయం చేసుకొని, ప్రతి కుటుంబానికి ఆదాయం వచ్చేలా ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు.



## ఆసుపత్రిలో "మదన్" మోహనుడు

**నషాలానికి ఎక్కిన మద్యం మత్తు**

**ప్యాంటు లేకుండా ఎక్స్ రే గదిలో పడక**

**ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు**

**రాయదుర్గం,మేజర్ న్యూస్:** రాయదుర్గం ఏరియా ఆసుపత్రిలో రేడియాలజీ విభాగం లో ఉద్యోగం వెలగబెడుతున్న " మదన్" మోహనుడు "మద్యం" మత్తులో విచక్షణ కోల్పోయాడు. ఆసుపత్రిని ఇల్లు అనుకున్నాడో లేక పడక గది అనుకున్నాడో తెలియదు గాని ..దుస్తులు (ప్యాంటు )లేకుండా ఎక్స్ రే రూములో మంచంమీద పడకేశాడు. ఆసుపత్రికి వచ్చిన ప్రజలు మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఈ ఘటన ను చూసి నివ్వెర పోయారు. ఇది ఆసుపత్రేనా... అంటూ ఆశ్చర్య చకితులవ్వడం తో పాటు ఒకింత ఆవేశానికి గురయ్యారు. వెంటనే ఆసుపత్రి సూపరింటెండెంట్ మెర్సీ జ్ఞాన సుధ, అభివృద్ధి కమిటీ సభ్యుల కు సమాచారం ఇచ్చారు. ఇంతలో ఈ విషయం తెలుసుకున్న ప్రజాసంఘాల నాయకులు అక్కడ కు చేరుకుని ఇలాంటి వారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఆసుపత్రి సూపరింటెండెంట్ మెర్సీ జ్ఞాన సుధ స్పందిస్తూ గతంలో కూడా ఇతనిపై కొన్ని ఆరోపణలు రాగా , జీతం కట్ చేయడం తో పాటు మెమో లు ఇచ్చామన్నారు. అయినా ఈయనలో మార్పు రాలేదు. ఈ ఘటనపై ఉన్నతాధికారులకు నివేదించాము. అలాగే మద్యం తాగినట్లు నిరూపణ కోసం రక్తపరీక్షలకై శాంపిల్స్ తీసినట్లు తెలిపారు. ఏదిఏమైనా ఈ మధ్య కాలంలో అడపాదడపా రాయదుర్గం ఏరియా ప్రభుత్వాసుపత్రి లో జరుగుతున్న కొన్ని ఘటనలపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాలకులు , వైద్య శాఖ ఉన్నతాధికారులు , సూపరింటెండెంట్ మరియు ఆసుపత్రి కమిటీ సభ్యులు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మరపురాని మహానేతకు ఘన నివాళి

**- ఘనంగా వైఎస్సార్ 16వ వర్ధంతి వేడుకలు - రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ - జననేతకు నివాళి అర్పించిన సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** జనహృదయనేత, ఎందరికో స్ఫూర్తిప్రదాత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి శ్లాఘించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి ని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని శాంతినగర్ మరియు ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ వద్ద నున్న దివంగతనేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా నెరవేర్చి రాజకీయనాయకులకే విలువ పెంచిన మహానేత అన్నారు. కుల, మత, పార్టీలకతీతంగా పథకాలు అందించిన ఆయన మానవత్వం ఎనలేనిదని కొనియాడారు.అలాగే కణేకల్లు వద్ద సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మించి తుంగభద్ర నీటిని పట్టణ ప్రజలకు అందించి శాశ్వతంగా దాహార్తి తీర్చిన మరపురాని మహామనిషి అన్నారు.

**తండ్రి ఆశయసాధనలోనే వైఎస్ జగన్:** వైఎస్ఆర్ ఆశయసాధనకోసం తండ్రి బాటలోనే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశాడన్నారు.అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యాకానుక తదితర పథకాలు ప్రవేశపెట్టి భావితరాల భవిష్యత్తుకు బంగారు బాట వేశాడన్నారు. అనంతరం ఏరియా ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప, టౌన్ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామాంజినేయులు, చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి పొరాళు శివ, కౌన్సిలర్లు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




**ప్రభుత్వ అనుమతి లేని అసోసియేషన్ వైపుకు ఉద్యోగుల ప్రోత్సహింపు**

**అవినీతి, అక్రమాలను ప్రోత్సహిస్తూ కళ్ళు మూసుకున్న సీఈవో**

**ఆశించిన స్థానాలకు పాకుతున్న అవినీతి ఉద్యోగులు**

**ఉన్నత అధికార"పాలకుల పేర్లు చెబుతూ అడ్డమైన పనులు**

**ఇలాగే వదిలేస్తే ఇక ప్రభుత్వ శాఖలో పుట్టగొడుగుల్లా బోగస్ అసోసియేషన్ లు**

# లెక్కలూ.. ఇదేనా బోగస్ లెక్క!?

**అనంతపురం, మేజర్ న్యూస్:** పంచాయతీరాజ్ ఉద్యోగులు, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల అసోసియేషన్ కు ప్రభుత్వ అనుమతి లేదు. రోసా రూల్స్ 2001, బైలాకు విరుద్ధంగా, ప్రభుత్వ చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు జిల్లా పరిషత్ లోని కొందరు ప్రభుత్వ ఉద్యోగులు. అది తప్పు అని తెలిసినా భారతీయ న్యాయ సంహిత 2023 చట్టాల మేరకు తాము శిక్షార్హులమని తెలిసినప్పటికీ కూడా జిల్లా పరిషత్ లోని ఓ ఉన్నతాధికారి, ప్రజా ప్రతినిధుల అండదండలు తమకు ఉన్నాయన్న భావనతో ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ లో బోగస్ అసోసియేషన్ ను మళ్లీ తెరపైకి తెస్తున్నారని తెలిసింది. అందులో భాగంగానే ఉమ్మడి జిల్లాలోని పలుచోట్ల అత్యంత అవినీతి, అక్రమాలు చేసిన కొందరు ఉద్యోగులను ఈ బోగస్ అసోసియేషన్ లో పదవుల ఆశ చూపుతూ పాత్రధారులను చేసుకుంటున్నారని తెలిసింది.

### ఆ బోగస్ అసోసియేషన్ లో కీలకంగా

### అత్యంత అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగులు వీరే...

1)టైప్ హైయర్ క్వాలిఫికేషన్ లేకుండ కండిషనల్ అపాయింట్ మెంట్ క్రింద ఒకరు టైపిస్ట్ గా ఉద్యోగం లోకి చేరి ఇప్పుడు సీనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగ విధులు వెళగబెడుతున్నాడు. వాస్తవానికి సభార్డినేట్ రూల్స్ 1996 ప్రకారం అటెండర్ గా రివర్షన్ ఇవ్వాల్సి ఉందని తెలిసింది. ఇతన్ని ఇతను కాపాడు కోవాలంటే ఆ బోగస్ అసోసియేషన్, ఆ బోగస్ లీడర్లు అసోసియేషన్ లో ఇతనికి పదవి ఇవ్వాల్సిందే.

2). 07 ఏళ్ల పైబడి ఇంజినీరింగ్ డివిజన్ లో పాతుకొని పోయి స్పెషల్ క్యాటగిరీ( చైల్డ్) మెడికల్ సర్టిఫికెట్, రాజకీయ మద్దతు అక్రమ సొమ్ముతో మరింత దొడ్డి దారిలో ఇంకా అక్కడే మళ్ళీ బదిలీలు వచ్చిన అక్కడే కొనసాగడం కోసం అసోసియేషన్ పదవి కావాల్సిందేనా.

3). కళ్యాణదుర్గం నియోజకవర్గం మండలంలో ఒక చోట పరిపాలన అధికారిగా ఇష్ట రాజ్యాంగ చేతివాటం ప్రదర్శించి కార్యదర్శుల దగ్గర కాజేసి వాట్సాప్ గ్రూపుల్లో అమ్మ నా భూతులు తిట్టించుకొని, అక్కడ తుడుచుకొని ఇక్కడికి వచ్చి ఇప్పుడు అసోసియేషన్ పదవి దక్కించుకొన్న వ్యక్తికి బోగస్ అసోసియేషన్ లో పదవి కావాల్సిందే. ఈయన యాజ్ పర్
పీసీ యాక్ట్ 1988, సెక్షన్- 7, 7-, 11,12, 13 శిక్షర్హులనీ సమాచారం.

4) ఒక సీనియర్ మోస్ట్ జూనియర్ అసిస్టెంట్ ( ఎస్ ఏ ప్రమోషన్ వద్దు అనుకొని) జడ్పి లో మెయిన్ బోగస్ బ్రోకర్ నాయకులకు జీవితాంతం ఊడిగం చేసుకొంటూ ఉందాం అనే ఉద్యోగి ( హౌస్ బిల్డింగ్ అడ్వాన్సస్)1,20,000/- లు లోన్ క్రింద తీసుకోని ఇప్పటికి 20 ఏళ్ళు అయ్యినా ఒక్క రూపాయి కూడ వడ్డీ కూడ కట్టకుండ ఎగ్గొట్టిన ఇతనికి బోగస్ అసోసియేషన్ పదవి కావాల్సిందేనా.

యాజ్ పర్ ఆ. ప్ర. ఫైనాన్సియల్ కోడ్ జీవో ఎంఎస్ నెంబర్. 25 ప్రకారం ఉద్యోగం ఊడుతుంది. ఉద్యోగం కావాలంటే బోగస్ అసోసియేషన్ లో పదవి కావాల్సిందేనా,

5). మరొక ఉద్యోగి రికార్డు అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్ గా ఒక వర్గ బోగస్ యూనియన్ నాయకులకి బాగా ఊడిగం చేసి ఎంత చేసిన ప్రమోషన్ రాకపోయేసరికే ప్లేట్ పిరాయించి జెడ్పిలో ప్రస్తుత%శీ% నడుపుతున్న అవినీతి బ్రోకర్ నాయకుడు పక్షాన చేరి అమ్యామ్యాలు ఇచ్చుకొని దొడ్డి దారిలో( కారుణ్య నియామకం వారి రేషియో 2:6:2 ని, సీనియారిటీ ని పక్కన బెట్టి) జూనియర్ అసిస్టెంట్ గా ప్రమోషన్ తీసుకోన్న ప్రభుద్ధుడు. ( యాజ్ పర్ సీసీరూల్స్ 1991 కండక్ట్ రూల్స్ 1964 మేరకు శిక్షార్హుడు ) కాపాడుకోవాలంటే బోగస్ అసోసియేషన్లో స్థానం కావాల్సిందేనా,

6). మరొక ఉద్యోగి ఆఫీస్ సబర్డినేట్ నుండి రికార్డు అసిస్టెంట్ గా పదోన్నతి తీసుకోని జెడ్పిలో తపాలా సీటు లో చట్ట ప్రకారం విధులు చెయ్యకుండ బోగస్ ముఖ్యనాయకుడి డైరెక్షన్ లో ఆర్టిఐ అప్లికేషన్ పెడితే దరఖాస్తు దారులను బెదిరించేకి, అక్కడి బోగస్ యూనియన్ బాస్ చెప్పినట్టు ఏ పేపర్ కవర్ ను తీసుకోకూడదు, ఎలా మాయం చెయ్యాలి, జెడ్పి కి ఇన్ఫర్మేషన్ తపాలా లో ఏమి వస్తాయి ఇన్ఫర్మేషన్ ఇచ్చుకొంటూ ఉన్నందుకు మెడలో దండ ఒకటే వేశారు పదవి ఇవ్వలేదు. ఇతని అద్భుతమైన విధులు చూసి ముచ్చటేసి ఆర్టిఐ కార్యకర్తలని బెదిరించినందుకు 2టౌన్ పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ కి పిర్యాదు ఇచ్చి క్రిమినల్ కేస్ నమోదు చెయ్యమని ఇవ్వడం జరిగింది. విచారణ పూర్తి అయ్యితే ఇతని ఉద్యోగం గోవిందా. ఇతనికి కావాల్సిందే బోగస్ అసోసియేషన్ లో స్థానం

7). ఇంకోడు గుండె జబ్బు ( స్టంట్) వేసుకొని సీనియర్ అసిస్టెంట్ నుండి ఏవోగా జెడ్పి కి వచ్చాడు ఆరోగ్యం బాగోలేదని చెప్పే ఉద్యోగి బాగోలేనట్లుగానే ఉండాలి అలా కాకుండా వక్ర ఆలోచన కలిగిన బోగస్ నాయకులకి ఊడిగం చేస్తూ.. మధ్యలో కేసులు పట్టుకొని వస్తూ సబ్ బ్రోకర్ పనులు చేస్తున్నట్టు గా బాహాట ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇతను ఏవో గా పదోన్నతి పై జెడ్పి కి వచ్చేకి దాదాపు 2.50 లక్ష లు ఇతను సహచర మిత్రుడు ఇద్దరు కలసి ఇచ్చి ఎవరికో ఇచ్చారట ప్రస్తుతం ఆయన పాలకులకు నచ్చక మరోచోటికి బదిలీ అయ్యాడని తెలిసింది.

8) ఇంకో ఏవో రూ.66 లక్షలు ప్రభుత్వ సొమ్ము కాజేసి జైలు కి వెళ్లి జైలు జీవితం గడిపి మళ్ళీఏమి ఎరగానమ్మా.. అంటూ ఎంచక జెడ్పి కి చేరుకొని బోగస్ యూనియన్ ఎన్నికలలో చక్రం తిప్పుతూ.. హల్ చల్ చేస్తూ ఆజమాయిషీ చేస్తూ ఇది చాలదని తనను తాను కాపాడుకోవడానికి బోగస్ అసోసియేషన్ జెండా పట్టుకున్నాడని తెలిసింది. ఆర్టికల్ 311(2) క్రింద ప్రభుత్వ సొమ్ము తిన్నందుకు ఇతనికి ఉద్యోగం ఊడుతుంది. ఇలా ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో అవినీతి ఆరోపణలు అధికంగా ఉన్న పలువురు ఉద్యోగులను ఈ బోగస్ అసోసియేషన్లో చేర్చుకుని పరిషత్ ను మరింత పరేషాన్ లోకి పడేసేందుకు పలువురు అవినీతి ఉద్యోగులు పన్నాగం పన్నుతున్నారని తెలిసింది. అయితే ఇంత పెద్ద ఎత్తున భుజాలపై ఎత్తుకొని బోగస్ అసోసియేషన్ కు సూత్రధారి పాత్రధారైన ఆ ఉద్యోగి ఏ స్వార్థంతో మళ్లీ ఈ అసోసియేషన్ తెరపైకి తెచ్చాడు, ఎవరెవరు అధికార పాలకుల పేర్లను విరివిగా వాడేస్తూ చేస్తున్న ఆ వక్ర పనులు ఏమిటి అన్నది మరో కథనంలో వివరించే ప్రయత్నం చేస్తాము.

### కలెక్టర్ చూసుకుంటారు.. ఇది వారి వ్యక్తిగతం

జిల్లా పరిషత్ సీఈవో జిల్లా పరిషత్ లో ప్రభుత్వ అనుమతి లేని ఓ బోగస్ అసోసియేషన్ మాటున జరుగుతున్న సభ్యత్వ లపై జిల్లా పరిషత్ సీఈఓ ను "మేజర్ న్యూస్" వివరణ కోరగా ఇది ఉద్యోగుల వ్యక్తిగతమని, ఎవరైనా ఎన్ని సంఘాల అయినా పెట్టుకోవచ్చు అని, అడిగిన వారందరికీ కూడా కార్యాలయంలో రూములు కూడా కేటాయిస్తామని, ఇక ఉద్యోగులు ఏదైనా అవినీతి ఆరోపణలు తప్పు చేసి ఉంటే మాత్రం తనపై అధికారైన జిల్లా కలెక్టర్ చొరవ చూపి విచారణకు ఆదేశిస్తే అప్పుడు విచారించి వారిపై చర్యలు తీసుకుంటాం తప్ప వేళ కాని వేళలో విధులు నిర్వహించే సమయంలో సభ్యత్వ నమోదులను మా పరిషత్ ఉద్యోగులకే వారి వ్యక్తిగతంగా వదిలేస్తున్నామని సీఈఓ సెలవిచ్చారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ గా డాక్టర్ కేవీల్ సుబ్రహ్మణ్యం

**ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గా డాక్టర్ విజయశ్రీ**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ గా డాక్టర్ కేఎల్ సుబ్రహ్మణ్యం నువ్వు నియమిస్తూ మంగళవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ అయ్యాయి. అదేవిధంగా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గా డాక్టర్ విజయశ్రీ నియమించారు. కేఎల్ సుబ్రమణ్యం ప్రభుత్వ మెడికల్ కళాశాల అనస్తీసియా విభాగం హెచ్ ఓ డి గా పనిచేస్తున్నారు. అదేవిధంగా ఆయన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ గా సేవలందించారు. అదేవిధంగా డాక్టర్ విజయ శ్రీ విజయవాడలోని సిద్ధార్థ మెడికల్ కళాశాలలో పెతాలజీ విభాగం ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు. వారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

www.suryaa.com
సూర్య


## ఘనంగా వైయస్సార్ వర్ధంతి

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను మండల కన్వీనర్ రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వ హించారు. తన నివాసం నుండి బస్టాండ్ కూడలి వరకు వైయస్సార్ చిత్రపటాన్ని ఊరేగి స్తూ కార్యకర్తలు ప్రజాప్రతినిధులతో కలిసి ర్యాలీ కార్య క్రమాన్ని నిర్వహిం చారు. జయహో వైయ స్సార్... వైయస్సార్ అమర హై.. అంటూ నినాదాలు చేశారు. బస్టాండ్ కూడాల్లో గల వైయస్సార్ విగ్రహానికి భారీ పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఆయన మాట్లా డుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి భౌతికంగా మనకు దూరమైన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర అభివృద్ధి కొరకు కృషి చేశారని, బలుగు బలహీన వర్గాలకు అండగా ఉచిత వైద్యం, విద్యార్థినీ యులకు అండగా ఫీజు రియంబర్స్మెంట్, ఉన్నత విద్యా అవకాశాలు, రైతన్న లకు సబ్సిడీ సైతం అందుబాటులోకి తెచ్చారని, పేదలకు ఉచిత గృహాల నిర్మాణం, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కృషి చేశారన్నారు. వారు లేని లోటు వర్ణ రహితమని, కార్యక ర్తలతో కలిసి నివాళులర్పించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతన్నలు మోసం చేస్తూ యూరి యాను అందుబాటు లోకి తేకపోకుండా వారిని నిండా ముంచిందని, దివ్యాంగుల పెన్షన్లను పునరుద్ధించడం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన బాబు షూరిటీ– భవిష్యత్యారిటీ కార్యక్రమ ఫలితమే పింఛన్లను పునర ద్ధారని, వైయస్సార్ అకాల మరణంతో రాష్ట్రంలో ప్రజలు తల్లడిల్లారని, తండ్రి ఆశయాలను కొనసా గిస్తూ వారి కుమా రుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన అందించారని, ప్రస్తుత కూటమి ప్రభు త్వం



లో ప్రజలు సంతృప్తిగా లేరని, ప్రభు సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ఘన విజియం సాధించడం తధ్యమని రానన్నది రాజన్న రాజ్యమని ఆశాభవం వ్యక్తం చేసారు. కార్యక్రమం లో సర్పంచ్లు యూసఫ్, హైటెక్ రమణ , ఎంపిటిసిలు రమణ రెడ్డి,భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి, సుమియా రఫీ, మాజీ సింగల్ విండో డైరెక్టర్ గోవింద రెడ్డి, ముళ్ళా భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్లు అక్బర్. నరసింహా రెడ్డి, రమణా రెడ్డి,సీనియర్ నాయకులు పోరెడ్డి వెంకట రెడ్డి,మైనారిటీ నాయకులు నజీర్, దామా శివారెడ్డి, మహేశ్వర రెడ్డి,మాజీ సింగల్ విండో డైరెక్టర్ ఆది మూర్తి,ఎస్టీ సెల్ యూత్ కన్వీనర్ మన్సూర్, బి సి కన్వినర్ హరి, మైనారిటీ కన్వీనర్ ఫయాజ్, వికలాంగుల కన్వీనర్ రవి, నియోజ కవర్గం పంచాయతీ రాజ్ కన్వీనర్ అక్బర్, నల్లచెరువు మండల మహిళా మండల్ అధ్యక్షురాలు గౌరమ్మ, జనరల్ సెక్రటరీ సలీం, ట్రేడ్ యూని యన్ నియోజకవర్గ కన్వీనర్ ఖాదర్ వలి,కార్యదర్శి కృష్ణమూర్తి, రామాంజి, నాగరాజు, విశ్వనాథ్, అశ్వర్థ రెడ్డి,హీదాయ తుల్లా, వాల్మీకి క్రిష్ట, తాజుద్దీన్, భషీర్. నాయకులు, కార్య కర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కదిరిలో వైభవంగా వినాయక నిమజ్జన శోభాయాత్ర

▸▸ మొదటి పేజీ తరువాయి

ర్యాలీని ప్రారంభించారు. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమైన వినాయక శోభాయాత్రలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, అధికా రులు వినాయకుడి విగ్రహ ప్రతిమ వాహనాన్ని లాగి ప్రారంభించారు. మొదటగా లక్ష్మీనరసింహ స్వామి ఆలయం విగ్రహం తర్వాత వరుసగా పట్టణంలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమల శోభాయాత్ర కొనసాగింది. ఆర్ఎస్ రోడ్డు, అంబేద్కర్ కూడలి, వేమారెడ్డి సర్కిల్, టవర్ క్లాక్ కూ, హిందూపురం సర్కిల్, కోనేరు సర్కిల్ మీదుగా ముత్యాల చెరువు వద్దనున్న పెనుగొండరాయిని చెరువులో వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించారు. శోభాయాత్ర లో యువత చిందులేస్తూ.. పెద్ద ఎత్తున బాణసంచా పేలుస్తూ.. డ్రమ్స్ వాయిద్యాలు నడుమ గణపతి మాప్ప మోరియా.. బై బై గణేశా అంటూ యాత్ర కొనసాగింది. విగ్రహ ప్రతిమల ర్యాలీని ఓవైపు డ్రోన్ కెమెరాలు ద్వారా పోలీసులు చిత్రీకరించారు. శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న పాల్గొని పోలీస్ బందోబస్తు చర్యలు చేపట్టారు. వినాయక విగ్రహ ప్రతిమల ఊరేగింపులో కేరళ వాయిద్యాలు కళాకారులు తమ ప్రదర్శనతో పట్టణ వాసులను ఆకట్టుకుంది. డీజే వాహనాలతో పట్టణం ఉర్రూత లూగింది. పట్టణంలోని సింహ కోట రైల్వే స్టేషన్ రోడ్డు ఎర్రకోట శివాలయం ప్రాంతంలో ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహ ప్రతిమల శోభాయాత్ర ను తిలిగించేందుకు వేలాదిమంది భక్తులు తరలి వచ్చారు. నాలుగు వినాయక విగ్రహ ప్రతిమలు ఆలం ఖాన్ మసీదు మీదుగా వెళ్ళగా, మిగిలిన విగ్రహాలు గత ఏడాదిలాగే ఈ ఏడాది కూడా వెల్లడం జరిగింది. శోభాయాత్రలో ముస్లిం సోదరుల సైతం పాల్గొని కదిరి పట్టణ ప్రజల ఐక్యతను చాటడం జరిగింది. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమైన వినాయక ప్రతిమల శోభాయాత్ర రాత్రంతా కొనసాగింది. కదిరి డిఎస్పీ శివన్నా రాయణ స్వామి తో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా వినాయక నిమజ్జన





కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

**ఎమ్మెల్యే కందికుంట పై పట్టణవాసులు ప్రశంసలు :**

ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వినాయక చవితి పండుగ పట్టణ వాసులు ఘనంగా జరుపుకోవాలని, పట్టణంలో వినాయక శోభాయాత్ర ర్యాలీని ప్రజలందరూ ఎంతో సంతోషంగా వీక్షించాలన్న సంకల్పంతో... కదిరి పట్టణ వ్యాప్తంగా పెద్దపెద్ద విద్యుత్ టవర్లను ఏర్పాటు చేశారు. శోభాయాత్ర జరిగే సమయంలో విద్యుత్ ఆటంకం ఉండకూడదని , చిన్న, పెద్ద అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరు వీక్షించాలన్న ఎమ్మెల్యే కోరిక మేరకు పనులు సైతం చకచగా పూర్తి కావడం జరిగింది. వినాయక శోభాయాత్ర లో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొని , లక్ష్మీనరసింహస్వామి ఆలయ విగ్రహ వాహనాన్ని లాగడం జరిగింది. శోభాయాత్రలో ఎలాంటి ఆటంకం కలగకుండా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దగ్గరుండి చర్యలను పర్యవేక్షించారు . మధ్యాహ్నం నుంచి రాత్రి 12 గంటల వరకు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ యాత్రను పర్యవేక్షించారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఇచ్చిన మాటను నిలుపుకొని భక్తులు వినాయక శోభాయాత్రను తనివి తీర వీక్షించి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రశం సలతో ముంచేస్తారు.

## అపహరణకు గురయిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దొన్నికోట గ్రామానికి చెందిన రైతు ఇర్షాద్ సంబంధించిన వ్యవ సాయ మామిడి తోటలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం చేసి గుర్తుతెలియని వ్యక్తులు అందులో ఉన్న కాపర్ వైర్ ఎత్తుకెళ్లడం జరిగిందని బాధిత రైతులు తెలిపారు.ఇదే విషయాన్ని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సుమారు ఏడు ఎకరా లలో మామిడి సాగు చేస్తున్నట్లు తెలిపారు. వాటికి డ్రిప్ ద్వారా నీళ్లను వదిలి వాటిని సంరక్షించుకుంటున్నట్లు తెలిపారు. దొన్నికోటలో వరుసగా ట్రాన్స్ఫార్మర్లు పగలగొడుతున్నడం రైతులలో ఆందోళన వ్యక్తం అవుతోంది. దొంగతనాలకు పాల్పడుతున్న వారిని వెంటనే గుర్తించి బాధిత రైతులకు న్యాయం చేయాలని గ్రామ రైతులు పేర్కొంటున్నారు.

## కరెంట్ షార్ట్సర్క్యూట్ తో అగ్నిప్రమాదం

### విలువైన వస్తువులు బుగ్గిపాలు

### లబోదిబోమంటున్న బాధితులు



**పామిడి, మేజర్ న్యూస్ :** మండలంలో దిబ్బసం పల్లి గ్రామంలో కరెంట్ షాట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మజ్జిగ లక్ష్మీదేవికి చెందిన విలువైన వస్తువులు, రూ. 1,60,000లు, బంగారు మూడు తులాలు, టీవీ, ఫ్రిడ్జ్ తదితర వస్తువులు అగ్నిప్రమాదంకు గురయ్యాయి. ఈ ప్రమాదంతో తమ వస్తువులన్నీ కాలిపోవడంతో బాధితురాలు మజ్జిగ లక్ష్మీదేవి కన్నీరుమున్నీరయ్యారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



**అగళి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన అగళి లో మంగళవారం మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ర్యాలీగా బస్టాండ్ వద్దకు చేరుకొని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం నాయకులు రాజశేఖర్ రెడ్డిసేవలను కొనియాడారు , ఈ కార్యక్రమంలో కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ మాజీ కన్వీనర్ మహేంద్ర, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జయకుమార్, సర్పంచులు ముద్దరాజు కృష్ణప్ప, శివకుమార్, మంజుల నటరాజ్, సుజాత రామన్న, సరస్వతి వెంకటస్వామి, నాయకులు సతీష్,సదానంద ఆరాధ్య, బసవరాజు, సూర్యనారాయణ రెడ్డి,వినయ్, నాగేంద్రప్ప, శివన్న, నాగరాజు, లింగరాజు, రంగనాథ్, , మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, గోవిందప్ప, ఈరన్న, డ్రైవర్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు.



**మడకశిర, మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని పెనుగొండ ప్రధాన రహదారి వద్ద ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 54వ జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. తొలుతగా పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయ కర్త రంగస్వామి ఆధ్వర్యంలో నాయకులు కేకును కట్ చేసి అక్కడకు వచ్చిన వారికి పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ద్విచక్ర వాహనాలతో పార్టీ కార్యాలయం నుండి ఆమిదాల గొంది గ్రామంలో ఉన్న వెంకటేశ్వర వృద్ధాశ్రమం వరకు నాయకులు ర్యాలీని నిర్వహించారు.అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు స్వీట్లు, పండ్లను వారు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మొదటగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు నియోజకవర్గ జనసేన నాయకులు జనసైనికుల తరుపున వారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ ఆశయాలను కొనసాగిస్తూ, నియోజకవర్గం లో పార్టీ ని బలోపేతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో మడకశిర నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త టీ. రంగస్వామి, గుడిబండ మండలం అధ్యక్షుడు మంజునాథ్, మడకశిర పట్టణ ఉపాధ్యక్షుడు పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ ఐటి శ్రీధర్,జమానపల్లి నాగేంద్ర, గుడిబండ నగేష్, కొంకోల్ మారుతి, ప్రోగ్రాం కమిటీ సభ్యులు నాగరాజ్, దొడ్డయ్య, హర్షద్, పవన్ రాధాకృష్ణ, రాఘవేంద్ర, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ వర్ధంతి



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన అమరాపురంలోని వైయస్సార్ విగ్రహం వద్ద మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి వాగేష్ ,రాష్ట్ర వైకాపా బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు ల ఆధ్వర్యంలో వైకాపా నాయకులు కార్యకర్తల సమక్షంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి వైయస్సార్ అమర్ రహే అని నినాదాలు చేస్తూ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ చేపట్టిన అనేక అభివృద్ధి సంక్షేమం ద్వారా ఎంతో మంది నిరుపేదలకు లబ్ధి చేకూరిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ , ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ వీరక్యాతరాయప్ప, ఎంపీటీసీలు నారాయణ గౌడ్, హనుమంతరాయ, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న, సర్పంచులు జితేంద్ర, గోవిందప్ప వైస్ సర్పంచ్ సిద్దేశ్వర, పంచాయతీ వైకాపా కన్వీనర్లు జోగేంద్ర, నాగేంద్రప్ప, రవి, రవీంద్ర, సీనియర్ నాయకులు ప్రసాద్,జె కె మూర్తి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 413మంది విద్యార్థులకు ఐడి కార్డులు పంపిణీ

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మన తలరాత మారాలంటే విద్య తోనే సాధ్యం విద్యార్థులు విద్యార్థి దశలో ఇష్టపడి కష్టపడి బాగా చదివితే జీవితంలో సుఖంగా ఉంటారు. బడిలో ఉపాధ్యాయులు చెప్పిన చదువే కాకుండా విద్యార్థులు ఇంటిలో కూడా పుస్తకాలు చదువుకోవడం వల్లనే మంచి ఉత్తీర్ణ సాధించడానికి సాధ్యమవుతుందని హిందూపురం సబ్ ట్రెజరీ ఆఫీసర్ జగదీష్ తెలిపారు. గోరంట్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ఈశ్వర్ ప్రసాద్ అధ్యక్షతన విద్యార్థులకు ఐడి కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిందూపురం సబ్ ట్రెజరీ ఆఫీసర్ జగదీష్ హాజరయ్యారు ఆయన సొంత నిధులతో విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఐడి కార్డులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఐడి కార్డులు కావాలని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుడు వెంకటేష్ తమ దృష్టికి తీసుకురావడంతో నా వంతుగా విద్యార్థులకు ఐడి కార్డులు అంద




జేస్తానని తెలపడం జరిగింది. అనంతరం విద్యార్థులకు ఐడి కార్డులు అందజేసిన జగదీష్ ను ప్రధానోపాధ్యాయులు మరియు అధ్యాపక బృందం పాఠశాల విద్యార్థులకు సహాయ సహకారాలు అంది ంచినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఘనంగా సత్కరించారు.

# విద్యార్థులు ప్రయాణిస్తున్న ఆటో బోల్తా

- 5 మంది కి తీవ్ర గాయాలు
- ప్రమాదంపై వెంటనే స్పందించిన ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్.
- గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలంటూ ఆదేశాలు

శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం రూరల్ మండలం గొల్లపల్లి గ్రామం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ధర్మవరం బాయ్స్ స్టోన్ పాఠశాలకు చెందిన పదిమంది విద్యార్థులు ప్రయాణిస్తున్న ఆటో బోల్తా పడిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఐదుగురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఐదుగురు విద్యార్థులు ధర్మవరం ఏరియా హాస్పిటల్కు తరలించబడ్డారు. ఈ సంఘటనపై సమాచారం తెలుసుకున్న మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తక్షణమే హాస్పిటల్కు వెళ్లి



గాయపడిన విద్యార్థులను పరామర్శించారు. అనంతరం ఆయన ఈ విషయం గురించి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారికి ఫోన్ ద్వారా తెలియజేశారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ ఘటనపై వెంటనే స్పందించి, గాయపడిన విద్యార్థుల తల్లిదండ్రులతో స్వయంగా ఫోన్ ద్వారా మాట్లాడి వారిని పరామర్శించారు. తల్లిదండ్రులకు ధైర్యం చెబుతూ, విద్యార్థులకు అత్యుత్తమ వైద్యసేవలు అందించాలనే ఆదేశాలను ధర్మవరం ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్కి ఇచ్చారు. , హరీష్ బాబు హాస్పిటల్లో గాయపడిన విద్యార్థుల కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి, వారికి అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు

# పిన్నదర్రిలో ఘనంగా ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

- చిలకంమధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు"

**తాడిమర్రి, మేజర్ న్యూస్** మండలంలోని పిన్నదర్రి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ప జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు జనసేన కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి, తమ అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామం అంతటా పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీలు, పార్టీ జెండాలతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో, చిలకం మధుసూదన్ రెడ్డి అభిమానుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు ప్రారంభించారు. అనంతరం, పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు అనుగుణంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలోని పారిశుధ్య కార్మికులకు సన్మానం చేసి, వారికి దుస్తులు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, "పవన్ కళ్యాణ్ గారు కేవలం ఒక నటుడు, రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు. ప్రజా సంక్షేమమే తన లక్ష్యంగా ఆయన



అహర్నిశలు కృషి చేస్తున్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితో కలిసి ఆయన రాష్ట్రాభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషి మరువలేనిది" అని ప్రశంసిం చారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ యర్రమల మోహన్ గౌడ్,హరి , రంగనాయకులు, దూది జయరామాంజనేయులు , శ్రీ కాంత్ తదితరులు పాల్గొన్నారు .

# ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించండి



-ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్

**రాప్తాడు మేజర్ న్యూస్** :వ్యవసాయ శాఖ సిబ్బంది పంట నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్ సిబ్బందికి సూచించారు. మంగళవారం వ్యవసాయ అధికారి కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో మండల పరిధిలోని గంగలకుంట గ్రామంలో జరుగుతున్న పంట నమోదు కార్యక్రమాన్ని ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయ అధికారులు పంట నమోదుకు వచ్చినప్పుడు వారికి అందుబాటులో ఉండి పంట నమోదు చేసుకోవాలని దీని ద్వారా అకాల వర్షాలతో పంటలు నష్టపోతే ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రోత్సాహకాలు అందుతాయని అన్నారు ఈనెల 30 తేదీ వరకు పంట నమోదు కార్యక్రమం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్** : పట్టణంలోని పిఆర్టి సర్కిల్లోని వైయస్సార్ విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విగ్రహానికి



పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాస్ రెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, 37వ వార్డు కౌన్సిలర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మున్సిపల్ వింగ్ ప్రధాన కార్యదర్శి చందమూరి నారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మాసపల్లి సాయికుమార్ మాట్లాడుతూ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి పేదల పాలిట వరంగా ఉన్నారని, తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఇరుముడి కార్యక్రమాలు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** శబరిమల అయ్యప్ప స్వామి మాల ధారణ లో భాగంగా ఓనం సందర్భంగా ఓనం గురు స్వామి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కేశవ నగర్ లోని నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి



దేవాలయంలో ఓనం గురు స్వామి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో శిష్య బృందం ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు ఓనం గురుస్వామి అంబటి సతీష్ కుమార్ అయ్యప్ప స్వామి మూలవిరాట్ కు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి మహా మంగళ హారతి అనంతరం ఇరుముడి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 150 మంది అయ్యప్ప స్వాములు మండల దీక్ష అనంతరం ఇరుముడి కార్యక్రమాన్ని ముగించుకొని బుధవారం శబరిమల యాత్రకు బయలుదేరనున్నారు. ఈ ఇరుముడి కార్యక్రమంలో గురు స్వామి అంబటిసతీష్ కుమార్, శిష్య బృందం గుండా పుల్లయ్య, కుమార్, శ్రీనివాసులు, రాజశేఖర్, అప్పు స్వామి, యుగంధర్ రెడ్డి, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు

- చిలకం మధుసూదన్ రెడ్డి

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలోని కొత్తపేట నందు వెంకటేశ్వర



స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి, పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కళాజ్యోతి సర్కిల్ దగ్గర ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంట్ తో కలిసి పేషెంట్లకు బ్రెడ్లు, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. అనంతరం జనసేన పార్టీ నాయకులు బీ.సీ మల్లన్న , జుటూరు వెంకీ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథిగా చిలకం మధుసూదన్ రెడ్డి పాల్గొని రక్తదానం చేసిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి ప్రశంస పత్రాలు అందజేశారు. మధ్యాహ్నం కొత్తపేట నందు షిరిడి సాయి దేవాలయం దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## చుక్కల భూముల సమస్య పరిష్కారానికి ఆర్డీఓ క్షేత్రస్థాయి పరిశీలన

తాడిమర్రి, మేజర్ న్యూస్ : ఎన్నో ఏళ్లుగా రైతులు ఇబ్బంది పడుతున్న చుక్కల భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో భాగంగా, ఆర్డీఓ మహేష్ మంగళ వారం చిన్నచి



గుళ్లరేవు, మర్రిమకులపల్లి గ్రామాల్లో లో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. స్థానిక రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి ఆయన ఈ ప్రాంతాన్ని సందర్శించారు. తాసిల్దార్ బాస్కర్ రెడ్డి , ఎంపిడివో వెంకట రంగ రావు , మండల సర్వేయర్లతో కలిసి ఆర్డీఓ మహేష్ చిన్నచిగుళ్లరేవు గ్రామంలోని డాటెడ్ ల్యాండ్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తమ భూములకు సంబంధించిన పత్రాలను చూపించి, గతంలో ఎదురైన ఇబ్బందులను ఆయనకు వివరించారు. భూముల సర్వే, సరిహద్దుల గుర్తింపు ప్రక్రియలను వేగవంతం చేయాలని రైతులు ఆర్డీఓను కోరారు. అదేవిదంగా ఈ గ్రామాలల్లో సి సి రోడ్లు , విద్యుత్ స్తంభాలు ఏర్పాటు అయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవిన్యూ అధికారులు , గ్రామ రెవిన్యూ సహాయకులు , ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### రక్తదానం, బైక్ ర్యాలీ

బుక్కపట్నం మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను బుక్కపట్నం జనసేన నాయకుల ఆధ్వర్యంలో తేరకూడదు మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకుల మరియు పుట్టపర్తి సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం తీరకూడల నందు వాన సంచాలు పేలుస్తూ పవర్ స్టార్ జన్మదిన వేడుకలకు కేక్ కట్ చేసి సంబరాన్ని జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి సేవా భావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ నిజంగా కష్టపడే ప్రతి కార్యకర్తకు మంచి హోదా



దక్కుతుందని కేవలం జనసేన పార్టీలో మాత్రమే అవకాశం ఉందని ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి జనసేన కార్యక్రమాల్లో పాల్గొనాలని జనసేన నాయకులకు పిలుపునిచ్చారు . అనంతరం జనసేన పార్టీలోకి పత్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు కార్యక్రమంలో జనసేన నాయకులు పట్టణ కన్వీనర్ దాసరి శ్రీనివాసులు సీనియర్ నాయకులు ట్రైలర్ శివ, మీసాల మురళి, నీటిపారుదల ఉపాధ్యక్షుడు సంజీవరాయుడు, మండల అధ్యక్షుడు జయరాం దాసరి గణేష్ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత , సినీ హీరో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మంగళవారం మండ ల కేంద్రంలోని బస్టాండ్ కూడలి ప్రాంతంలో జనసేన మండల అధ్యక్షులు సాకే రవికుమార్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వ హించారు. అనంత రం స్థానిక నాయకు లతో కలిసి ఆయన కేక్ కట్ చేసి.. పంచి పెట్టారు. సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సారథ్యం లో జనసేన పార్టీ 2024 ఎన్నికల్లో ఘనవి జయం సాధించ డంతోపాటు ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలకు చేస్తున్న సేవలను కొనియా డారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో కూటమి నాయకులు దేవేంద్ర గౌడ్, రాంప్రసాద్, ఆంజ నేయులు, ప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటి ఎఫ్‌సిఆర్ఎ పునరుద్ధరణ కోసం సర్పంచులకు వినతి



అమరాపురం మేజర్ న్యూస్: మండలం ఆర్డిటి అభిమాన సంఘం మరియు బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆర్డిటి సంస్థ కు ఎఫ్ సి ఆర్ ఏ అనుమతి కొరకు గ్రామ పంచాయతీ తీర్మానం చేసి కేంద్ర హెూంమంత్రికి నివేదిక ఇవ్వాలని అమరాపురం సర్పంచ్ కు, వలస సర్పంచ్ నాగవేణి జితేంద్ర కు వినతి సమర్పించారు. బహుజన చైతన్య వేదిక రాయలసీమ కోఆర్డినేటర్ నారాయణప్ప, ఆర్డిటి అభిమాన సంఘం మరియు బహుజన చైతన్య వేదిక తాలూకా ఉపాధ్యక్షుడు టి శంకర్, బహుజన చైతన్య వేదిక గౌరవాధ్యక్షుడు జేకే మూర్తి, వార్డు మెంబర్ సిద్దేశ్ లు వినతిని సర్పంచులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచులు వాగేష్ మరియు జితేంద్ర లు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో నిరుపేదలఅభివృద్ధి చేయడంలో ఎల్లవేళలా ముందుండే ఆర్డిటి సంస్థకు తమ వంతు చేయూత నివ్వడానికి పంచాయతీ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి పంపుతామని సర్పంచులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తక్షణం ఎఫ్ సి ఆర్ ఎ అనుమతి ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు.

## సంక్షేమ ప్రదాత వైయస్ఆర్

గొండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక ప్రధాన కూడలి నందు మంగళవారం వైయస్ఆర్ వర్ధంతి సందర్భంగా మండల నాయకుల ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు



మాట్లాడుతూ దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి లేని లోటు మరువలేనిదని, ఆయన ముఖ్యమంత్రిగా ప్రజల శ్రేయస్సు కొరకు ఆరోగ్య శ్రీ, రెండు రూపాయలకే కిలో బియ్యం, జలయజ్ఞం ద్వారా సాగు, త్రాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, ఫీజు రీయింబర్స్మెంట్, 108,104 అంబులెన్సులు వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినటువంటి సంక్షేమ సారధి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన లోటు తీరనిదని,ఆయనకు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి,వైస్ కన్వీనర్ శంకర్ నాయుడు,ఎంపీటీసీ ఇక్బాల్, మైనార్టీ సెల్ బావుద్దీన్,జై జవాన్ అంజినేయులు, యూత్ కన్వీనర్ ఆసిఫ్,ఆజాద్,మైను,తదితరులు పాల్గొన్నారు.

## ఇడుపులపాయలు వైయస్సార్ నివాళులర్పించిన దాసరి శ్రీనాథ్ రెడ్డి



నల్లచెరువు, మేజర్ న్యూస్ : దివంగత నేత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళ వారం సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు దాసరి శ్రీనాథ్ రెడ్డి మంగళ వారం ఇడుపుల పాయకు వెళ్లి మాజీ ముఖ్యమంత్రి సమాధి వద్ద ఘనంగా నివాళు లర్పించారు. పేదల పెన్నిధి, సంక్షేమ రథ సారథి, మాట తప్పని మడమ తిప్పని నేత వైయస్సార్ అని తెలిపారు. సత్య సాయి జిల్లా వై ఎస్సార్సీపి అధ్యక్షు రాలు ఉషశ్రీ చరణ్ ని మర్యాద పూర్వకంగా స్టేట్ జాయింట్ సెక్రెటరీ ప్రణీత్ రెడ్డి వెంట ఉన్నారు.

## ప్రజలు మెచ్చిన నాయకుడు డాక్టర్ వైయస్ఆర్

నల్ల మాడ మేజర్ న్యూస్ : మహానేత ప్రజల మెచ్చిన నాయకుడని దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని వైయస్ఆర్ సర్కిల్లో కాస్య విగ్రహానికి పాలాభిషేకం పూలమాలలు వేసి నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. మండల కన్వీనర్ ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో నిర్వహించారు మండల నలుమూలల నుంచి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు తరలివచ్చి వర్ధంతి వేడుకలలో పాల్గొన్నారు మహానేత మరణించిన ప్రజల గుండెల్లో జననేతగా నిలిచారని ఆయన ప్రవేశపెట్టిన పథకాలు 108 అనేక సంక్షేమ పథకాలు ప్రజల మదిలో నిలిచిపోయాయన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తండ్రి వెంకట్రామిరెడ్డి, మాజీ కన్వీనర్లు కే సూర్యనారాయణ, రామాంజనేయులు, కుల్లాయి నాయక్, వివిధ పదవులు పొందిన నాయకులు గంగిశెట్టి, ఎన్ హెచ్ భాష, సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు రాజారెడ్డి, నాగరాజు, జేంద్ర నాయక్అ పుల.డి రాజు చిన్నాదేవి, బొజ్జే నాయక్ కుళ్లాయప్ప, లింగమూర్తి ,శంషీర్ గంగిరెడ్డి, లాల్యా నాయక్, ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండల వ్యాప్తంగా మంగళవారం జనసేన మండల ప్రధాన కార్య దర్శి కొండబో యన సతీష్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడు కలు ఘనంగా నిర్వ హించారు. మండలం లోని కొండకమర్ల గ్రామ సచివాలయ ఆవర ణంలో జరిగిన జన్మదిన కార్యక్ర మానికి జనసేన నియో జకవర్గ అధ్యక్షులు పత్తి చంద్రశేఖర్ హాజరై కేకులు కట్ చేశారు. ఈ సంద ర్భంగా జనసేన మండల ప్రధాన కార్యదర్శి కొండబో యిన సతీష్ సొంత ఖర్చులతో దాదాపు 20 మంది పారిశుధ్య కార్మికులకు, పేదలకు చీరలు బట్టలు పంచడమే కాకుండా పారిశుద్ధ కార్మికులు దుశ్శాలతో సన్మా నించారు. అనంతరం దబురువారిపల్లి ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకములతో పాటు పెన్నులు ఇతర విద్యాసామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో గంగరాజు పి బాబ్జాన్, షాను, వెంకీ, శివ, శీనా, బాబు, ప్రసాద్, తెలుగుదేశం పార్టీ ఆర్.ఎం.పి జాకీర్, జయచంద్ర రెడ్డి, శీనా, తదిత రులు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యులను గుర్తించండి.. వయోజన విద్య పర్యవేక్షకులు



పుట్టపర్తి, రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా ఆధ్వర్యంలో ఉల్లాస్ అక్షరాంధ్ర సర్వే సమావేశాన్ని వయోజన విద్య పర్యవేక్షకులు కే.సుధాకర్, రవీంద్ర నాయుడులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యవేక్షకులు రవీంద్ర నాయుడు మాట్లాడుతూ పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో 3000 మంది నిరక్ష రాస్యులను గుర్తించి, ప్రతి పదిమంది నిరక్షరాశులకు ఒక విద్యా వాలంటీర్ టీచర్ చొప్పున మూడు వేల మంది నిరక్షరాశులకు 300 మంది విద్యా వాలంటీర్ టీచర్లను గుర్తించాలని మెప్మా అధికారులకు తెలియజేశారు. త్వరగా నిరక్షరాశుల సర్వే పూర్తి చేసి, ఆ జాబితాను తమకు అందజేయాలని పర్యవేక్షకులు కోరారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య పర్యవేక్షకులు, మెప్మా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం, సినీ నటుడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పుట్టపర్తి హనుమాన్ సర్కిల్ నందు జనసేన, కూటమి నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల జనసేన పార్టీ మండల నాయకులు టౌన్ కన్వీనర్లు ఆధ్వర్యంలో జనసేన నాయకులు,కూటమి ప్రభుత్వ నాయకులు కలసి పుట్టపర్తి హనుమాన్ సర్కిల్ నందు భారీ కేకును కట్ చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.జనసైనికులు హ్యాపీ బర్త్ డే పవర్ స్టార్, ఏపీ డిప్యూటీ సీఎం అంటూ నినాదాలు చేస్తూ, హనుమాన్ టెంపుల్ కూడలిలో బాణాసంచా పేల్చుతూ సంబరాలు చేసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బొగ్గం శ్రీనివాసులు దామోదర్ ఆంజనేయులు రామలక్ష్మణులు, కార్యకర్తలు, కూటమి ప్రభుత్వ నాయకులు పాల్గొన్నారు.

## మహానేత వైయస్సార్‌కు ఘన నివాళులు



కొత్తచెరువు, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి 16 వ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కొత్తచెరువు మండల కేంద్రంలోని ధర్మవరం రోడ్డు లో గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి వైసిపి నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్, జలయజ్ఞం వంటి పథకాల ద్వారా ఆయన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. వైయస్సార్ ప్రవేశపెట్టిన ఈ పథకాలు పేదల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకొచ్చాయని పేర్కొన్నారు. వైయస్సార్ తన పరిపాలనలో ప్రజలకు అందించిన సేవలు, సంక్షేమ పథకాలను గుర్తు చేసుకుంటూ వైసిపి నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండలం వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు, మాంగళ్యం వితరణ

### కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీ నారాయణ, క్లస్టర్ కన్వీనర్ కోట్ల రంగే గౌడ.



మడకశిర, మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలం ఆమిదాలగొంది పంచాయతీ ఏ ఆర్ గౌరీపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త,నూతనవరుడు అభిలాష్ కుటుంబ సభ్యులకు మంగళవారం రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ అదేవిధంగా క్లస్టర్ కన్వీనర్ ఎన్.బి.కె జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ మడకశిర తాలుక అధ్యక్షులు కోట్ల రంగే గౌడ కలిసి నూతన వరుని కుటుంబ సభ్యులకు మాంగల్యం పట్టు వస్త్రాలను అందించి ఆర్థిక సహాయం గా నగదును అందచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్

**- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి**
**- జిల్లా వైసీపీ కార్యాలయంలో వైయస్సార్ 16వ వర్ధంతి**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతిను వైఎస్సార్సీపీ శ్రేణులు మంగళవారం సేవా కార్యక్రమాల నడుమ నిర్వహించారు. తొలుత వైసీపీ జిల్లా కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలసి పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రి వద్ద అన్నదానం చేశారు.వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బీసీ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం తపోవనంలో లారీ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.నగరంలోని 4వ రోడ్డులో ఉన్న స్పందన ఫౌండేషన్‌లో వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి భౌతికంగా లేకపోయినా లక్షలాది మంది హృదయాల్లో చిరస్థాయిగా ఉంటారని కొనియాడారు.వైఎస్ హయాంలో తెచ్చిన 104, 108 వాహనాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. వైఎస్ఆర్ స్ఫూర్తితోనే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలన సాగిందని, పేద వర్గాల సంక్షేమం కోసం పెద్దపీట వేశామన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించిన సంక్షేమ పథకాలను ఆ తర్వాత వచ్చిన ఏ ప్రభుత్వాలు కూడా నిలిపివేసే పరిస్థితి రాలేదంటే ఆయన తెచ్చిన పథకాలు ఎంత గొప్పవో అర్థం చేసుకోవచ్చని అని తెలిపారు. వైఎస్ జగన్ నాయకత్వంలో వైఎస్ ఆశయ సాధన కోసం వెఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోకటం విజయభాస్కర్ రెడ్డి తో పాటు పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు,పాల్గొన్నారు.

# ఘనంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు..

**జనసేన జిల్లా అధ్యక్షులు బహుళ చైర్మన్ టిసి ఆధ్వర్యంలో పండుగల వేడుకలు.. విశేష సేవా కార్యక్రమాలు...**
**అనంతపురం సర్వజన ఆస్పత్రిలో గర్భిణీలు బాలింతలకు భోజనాలు పండ్లు పంపిణీ**
**చెన్నకేశవ స్వామి దేవాలయం వద్ద డొక్కా సీతమ్మ పేరిట అన్న వితరణ**
**సప్తగిరి సర్కిల్ పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసిన టీసీ వరుణ్**





**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టిసి వరుణ్ ఆధ్వర్యంలో పండుగలా వేడుకలు, విశేష సేవ కార్యక్రమాలు నిర్వహించారు. జననేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో టీ సీ వరుణ్ ఆధ్వర్యంలో అనంతపురం సర్వజన ఆస్పత్రి కాన్పుల వార్డులో గర్భిణీలు బాలింతలకు భోజనం బాక్సులు పండ్లు అందజేశారు. పలువురు గర్భిణీలు, బాలింతలు కూటమి ప్రభుత్వ పాలన బాగుందంటూ కితాబిస్తూనే... పవన్ కళ్యాణ్ అన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టీసీ వరుణ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం పాతూరు చెన్నకేశవ స్వామి దేవాలయం వద్ద డొక్కా సీతమ్మ పేరిట రైతులకు, పాదాచారులకు పెద్ద ఎత్తున అన్న వితరణ చేశారు. సాయంత్రం సప్తగిరి సర్కిల్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు వరుణ్ భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ.. తమకు అన్ని విధాల స్ఫూర్తి ప్రదాత అయిన పవన్ కళ్యాణ్ బాటలో పయనిస్తూ సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. జనసేన పార్టీ లో ఉన్న ప్రతి ఒక్కరు పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులే అన్నారు. పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా జిల్లావ్యాప్తంగా పార్టీ శ్రేణులు విశేష సేవ కార్యక్రమాలు చేపట్టడం హర్షనీయమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి జనసైనికులు కృషి చేయాలని వరుణ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, , జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు సంజీవ రాయుడు, ఇండ్ల కిరణ్ కుమార్, రాపా ధనంజయ్, సిద్దు, జిల్లా సహాయ కార్యదర్శిలు జయమ్మ, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, హుస్సేన్, నగర కార్యదర్శిలు విశ్వనాథ్, లాల్ స్వామి, సంపత్, వెంకటరమణ, నెట్టికంటి హరీష్, వీరమహిళలు అనసూయ, శైలజ, దాసరి సరిత, మంజుల, శరణ్య, నాయకులు ఆరేటి వంశీకృష్ణ, వెంకట సాయి, హిద్ధూ, ప్రసాద్, గోవర్ధన్, ఉదయ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మెడికో నిత్యశ్రీకి
# రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి

**అనంత వైద్య కళాశాల మెడికో ఓరుగంటి నిత్యశ్రీకి 10,000వేల బహుమతి**



**అనంతపురం, మేజర్ న్యూస్,**అనంతపురం ప్రభుత్వ వైద్య కళా శాలలో మూడో సంవత్సరం ఎంబిబి ఎస్ చదువుతున్న వైద్య విద్యార్థిని ఓరుగంటి నిత్యశ్రీ కి విశాఖ పట్నం లోని రామకృష్ణ మిషన్ ఆశ్రమం భారతీయ సంప్రదాయాలపై స్వామి వివేకానంద ముద్ర అనే అంశంపై రాష్ట్రస్థాయిలోనే కళాశాలల విద్యార్థులందరికీ వ్యాసరచన పోటీలు నిర్వహించగా అందులో ప్రథమ స్థాయిలో అనంతపురం వైద్య కళాశాల వైద్య విద్యార్థిని పొరుగంటి నిత్యశ్రీ ప్రథమ స్థానం సంపాదించి పదివేల నగదు బహుమతిని అందుకోవడం మా కళాశాలకు గర్వకారణం అని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు వ్యాసరచన పోటీల గురించి విద్యార్థులకు చెప్పగా ఈ పోటీలలో అనంత మెడికల్ కళాశాల నుంచి ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ మూడో సంవత్సరం ఎంబిబిఎస్ విద్యార్థిని ఓరుగంటి నిత్యశ్రీ తన అద్భుతమైన ప్రతిభను కనబరిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రథమ స్థానం పొందడం చాలామంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని ప్రిన్సిపాల్ షారోన్ సోనియా తెలిపారు.

# ప్రతి ఒక్కరు అభివృద్ధి లక్ష్యంగా దృష్టి సారించండి





**- అధికారులతో ఎమ్మెల్యే జేసీ సమీక్ష**

**యాడికి,మేజర్ న్యూస్:**ప్రతి ఒక్కరూ అభివృద్ధి లక్ష్యంగా దృష్టి సారించాలని ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. యాడికి మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మెల్యే పర్యటిం చారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల అన్నిశాఖలా అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పంచాయతీకి సంబంధించిన ఆదా యం, అభివృద్ధిపై పంచాయతి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా యాడికి గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చేయడమే మొదటి లక్ష్యం అని తెలిపారు. ఎక్కడైనా మంచినీటి సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురావాలని అధికారులను కోరారు. . అలాగే చాలా వీధులలో వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని త్వరలోనే సొంత నిధులతో వీధిలైట్లు ఏర్పాటు చేస్తానని తెలిపారు. అలాగే కోన రోడ్డులో చౌడేశ్వరి దేవాలయం ఎదురుగా డ్రైనేజీ సమస్య తో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు ఒక ప్రణాళిక వేసి విధివిధానాలు రూపొందించాలని ఆయన అధికారుల ను కోరారు. తాడిపత్రి పట్టణాన్ని ఎలాగైతే అభివృద్ధి చేశామో యాడికి ని అలా చేయడమే తమ లక్ష్యం అని తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఒక ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలని కోరారు. ప్రతి ఒక శాఖకు సంబంధించిన అధికారులను మీకు ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురండి తక్షణమే పరిష్కరిస్తానని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు సంబంధించిన మండల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ.కుంట

## అనుమతులు లేకుండా మట్టి తోలితే చర్యలు తీసుకుంటాం



**రాప్తాడు మేజర్ న్యూస్** :మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ విజయకుమారి , సీఐ శ్రీ హర్ష అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ మండలంలో అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో నిఘా పెట్టామని గొందిరెడ్డిపల్లి నుండి అనంతపురం కు మట్టిని తరలిస్తున్న టిప్పర్ను తమ సిబ్బంది స్వాధీనం చేసుకొని స్టేషన్ కు తరలించారని తెలిపారు వారి వద్ద అనుమతులు ఉన్న కాపీని తీసుకురావాలని టిప్పర్ యజమానులకు సూచించామని అదేవిధంగా ఎవరైనా అనుమతులు లేకుండా తరలిస్తే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు

WANTED
Ex servicemen
at BATHALAPALLI
TOLL PLAZA
Please Contact:-
Mr.Manoj Singh
Mobile No: 9887905173

# హోరాహోరీగా వాజ్‌పేయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్



శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలోని ఆర్డిటి మైదానంలో మంగళవారం 14వ రోజు అటల్ బిహారీ వాజ్‌పాయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 పోటీలు అత్యంత రసవత్తరంగా, ఉత్కంఠభరితంగా సాగాయి. రోజంతా మూడు ఉత్కంఠభరితమైన మ్యాచులు జరగగా, ఆరు జట్లు తమ ప్రతిభను ప్రదర్శించాయి. అభిమానులను ఉత్కంఠకు గురిచేసిన ఈ పోటీల్లో ప్రతి జట్టు విజయాన్ని సాధించేందుకు విశేషంగా శ్రమించింది. మొదటి మ్యాచ్ రెబల్ స్టార్స్ మరియు వినాయక-లెవెన్స్ జట్ల మధ్య జరిగింది. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ పోరులో, రెబల్ స్టార్స్ జట్టు సమర్థవంతమైన బ్యాటింగ్, బౌలింగ్ ప్రదర్శనతో 31 పరుగుల తేడాతో విజయం సాధించింది. రెబల్ స్టార్స్ జట్టు ఆటగాడు నిరంజన్ అద్భుతమైన ఆటతీరుతో ఆకట్టుకొని ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతి అందుకున్నాడు. రెండవ మ్యాచ్‌లో హిందూపురం హంటర్స్ మరియు దంపెట్ల కింగ్స్ జట్లు తలపడ్డాయి. శక్తివంతమైన బ్యాటింగ్ ప్రదర్శనతో హంటర్స్ జట్టు ఆధిపత్యం ప్రదర్శించి 43 పరుగుల తేడాతో గెలుపును కైవసం చేసుకుంది. హిందూపురం హంటర్స్ జట్టు ఆటగాడు అబుతలహా తన అద్భుతమైన ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. రోజు చివరి మరియు మూడవ మ్యాచ్‌లో రామాపురం-లెవెన్స్ మరియు ఇండియన్ ఆర్మీ సోల్జర్స్ జట్లు తలపడ్డాయి. అద్భుతమైన బౌలింగ్, ఫీల్డింగ్ సమన్వయంతో ఇండియన్ ఆర్మీ సోల్జర్స్ జట్టు రామాపురం లెవెన్స్‌పై 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ జట్టు తరపున మెరుపువేగంగా ఆడిన కిరణ్ విరాట్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. రోజంతా జరిగిన ఈ పోటీల్లో విజేత ఆటగాళ్లకు ప్రత్యేక జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంలో మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, సీనియర్ క్రికెట్ ప్లేయర్లు మరియు ఇతర క్రీడాభిమానులు పాల్గొని ఆటగాళ్లను అభినందించారు. టోర్నమెంట్ సీజన్-2లో ప్రతి రోజు పోటీలు ఉత్కంఠభరితంగా సాగుతూ అభిమానులకు మధురానుభూతిని అందిస్తున్నాయి. ఆటగాళ్ల ప్రతిభను వెలుగులోకి తీసుకురావడంలో ఈ టోర్నమెంట్ కీలకపాత్ర పోషిస్తుందని నిర్వాహకులు తెలిపారు.

# మండలంలో అభివృద్ధి దిశగా బీజేపీ కసరత్తు.

**అభివృద్ధి కార్యక్రమాలపై దిశానిర్దేశంచేసిన హరీష్ బాబు.**



**తాడిమర్రి, మేజర్ న్యూస్ :** మండలంలో మంగళవారం జరిగిన బీజేపీ మండల సమావేశంలో, రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, బీజేపీ మండల నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక మార్గదర్శకాలు అందజేశారు. ఈ సమావేశానికి మండల బీజేపీ అధ్యక్షుడు రాము అధ్యక్షత వహించగా, హరీష్ బాబు ప్రత్యేకంగా పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు సకాలంలో పూర్తవ్వడానికి మనందరం కృషి చేయాలి. ప్రజలకు నేరుగా లాభం చేకూరేలా ఆ పనులు పారదర్శకంగా కొనసాగాలని చూడాలి. ఏ ఏ గ్రామాల్లో ఏ సమస్యలు ఉన్నాయో వాటిని గుర్తించి, పరిష్కార మార్గాలు సూచించడం బీజేపీ కార్యకర్తల ప్రధాన కర్తవ్యంగా భావించాలి. అలాగే, గ్రామస్థుల సమస్యలను సేకరించి, వాటిని మంత్రి కి నివేదించడం ద్వారా త్వరితగతిన పరిష్కారం సాధించాలన్నారు. ప్రతి కుటుంబానికి అభివృద్ధి సదుపాయాలను చేరవేయడం బీజేపీ లక్ష్యం అని హరీష్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం తాడిమర్రి మండలం మర్రిమేకులపల్లి గ్రామానికి చెందిన పుల్లా నాయుడు మోకాళ్ల శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి కావడంతో ప్రత్యేక కార్యక్రమం కూడా నిర్వహించారు. చాలా సంవత్సరాలుగా మోకాళ్ల నొప్పులతో బాధపడుతూ నడవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పుల్లా నాయుడు సమస్యను గుర్తించిన రాష్ట్ర ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ సహకారంతో, సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో బెంగళూరులోని వైదేహి ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్స అనంతరం పుల్లా నాయుడు తిరిగి పూర్తిగా ఆరోగ్యవంతంగా కోలుకోవడంతో, ఈ సందర్భంగా తాడిమర్రి మండలంలోని బీజేపీ కార్యాలయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ తరపున హరీష్ బాబు ప్రత్యేక శుభాకాంక్షల లేఖను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు, జిల్లా కార్యదర్శి పోతులయ్య, మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ నాయుడు, వైస్ ఎంపీపీ కృష్ణంనాయుడు , వన్నూరు రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోతాదును మించి యూరియా వాడకం తగ్గించండి

**- వ్యవసాయ అధికారి నరసింహులు**



కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్ మండల పరిధిలోని యర్రగుంట గ్రామంలో మంగళవారం జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారులు నరసింహులు, రెహనా బేగం ఆధ్వర్యంలో సస్యరక్షణ ఎరువుల ఎలా వాడాలి అనేదానిపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు నరసింహులు, రెహానా బేగం మాట్లాడుతూ రైతులకు శిక్షణ కార మొక్కలకు అవసరమైన పోషకాలలో ముఖ్యమైన అంటి నత్రజని ఈ నత్రజని పోషకం యూరియా రూపంలో చక్కగా రైతులకు అందుబాటులో ఉన్నది అన్నారు. ఎరువుల దృష్టిలో పెట్టుకొని అధిక మంది రైతులు యూరియాను అవసరానికి మించి యూరియాను వాడుతున్నారని తద్వారా నేలల్లో ఆమ్లత్వం పెరిగి నేల యొక్క భౌతిక రసాయనక లక్షణాలు క్షీణించి ఇతర పోషకాలు యొక్క లభ్యత మొక్కలలో తగ్గిపోతుందని అన్నారు. అంతేకాకుండా మొక్కలలో చీడపీడల సమస్య అధికం అవుతుందని రైతులకు తెలియజేశారు. రైతులు నత్రజని ఎరువులను సిఫారసు మేరకు మాత్రమే పంటలో వాడాలని మరియు యూరియా వాడకం తగ్గించడానికి రైతులు ముందుగా పచ్చిరొట్ట ఎరువులైన జీలుగా పిల్లి పెసలు జనుము వంటి వాటిని పంటకాలానికి ముందుగా వేసుకున్న పూతదశలో పొలంలో కలియ దునడం వలన నత్రజని పోషకము అధిక స్థాయిలో అందుబాటులోకి వస్తుందని అన్నారు. పంట కాలములో జీవన ఎరువులు వాడకాన్ని రైతులకు అలవాటు చేసుకోవడం ద్వారా సుమారుగా 20 నుంచి 25 శాతం యూరియా వాడకాన్ని కానీ తగ్గించే దానికి అవకాశం ఉంటుందని, ముఖ్యంగా భూసార పరీక్ష ఫలితాలను అనుసరించి అవసరమైన మేరకు మాత్రమే సూచించిన పంటలలో సూచించిన మోతాదులో ఎరువులను వాడడం ద్వారా నేల ఆరోగ్యం కాపాడుకోవడం కాక తక్కువ ఖర్చుతో అధిక పంట ఉత్పత్తులను పొందే దానికి అవకాశాలు అధికంగా ఉన్నాయని రైతులకు తెలియజేశారు. తదుపరి నానో యూరియా వాడకం వలన కలిగే లాభాల గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జగదీష్ రైతు సేవ కేంద్రం సిబ్బంది, ఎర్రగుంట గ్రామ రైతులు పాల్గొన్నారు.

## టెన్నికాయిట్ జిల్లా

# జట్టుకి తాడిమర్రి విద్యార్థులు ఎంపిక

**: రాష్ట్రస్థాయిలో సత్తా చాటనున్న క్రీడాకారులు**



తాడిమర్రి, మేజర్ న్యూస్ : తాడిమర్రిలోని ముంటి మడుగు హనుమంతయ్య శెట్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు టెన్నికాయిట్ జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఇటీవల అనంతపురం జిల్లా జూనియర్ కళాశాల లో జరిగిన టెన్నికాయిట్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులు షర్మిల,వర్షిత,శరణ్య , అర్చన ఈ ఘనత సాధించారు. త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు శ్రీ సత్య సాయి జిల్లాకు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ విద్యార్థులు తమ ఆటతీరుతో జిల్లా క్రీడా సంఘం అధికారులను ఆకట్టుకున్నారు. వీరంతా ఇప్పుడు త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో చిత్తూరు జిల్లా తరపున ఆడనున్నారు. ఈ సందర్భంగా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.అరుణ మాట్లాడుతూ, విద్యార్థులను అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తున్న తమ విద్యార్థులను చూసి గర్వపడుతున్నామని తెలిపారు. ఈ విజయం వెనుక వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాప్ కృషి ఎంతో ఉందని, వారి మార్గదర్శకత్వంలోనే విద్యార్థులు ఈ స్థాయికి చేరుకున్నారని కొనియాడారు. రాష్ట్రస్థాయిలో కూడా వీరు మంచి ప్రతిభ కనబరచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వీరి తల్లిదండ్రులు ఈ క్రీడాకారులను అభినందించారు. రాష్ట్రస్థాయిలో ఈ నెల 13 నుండి 14 వ తేది వరకు కోనసీమ జిల్లా మండపేటలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని , వీరు తమ సత్తా చాటి, తాడిమర్రి పాఠశాల, సత్య సాయి జిల్లా కీర్తిని ఇనుమడింపజేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టించడమే ప్రభుత్వ లక్ష్యం

**టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు**



**రామగిరి మేజర్ న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాన్ని ఇచ్చి ఇల్లు మంజూరు చేసి ఇల్లు కట్టించడమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం అని టిడిపి సీనియర్ నాయకులు రామ్మూర్తి నాయుడు పేర్కొన్నారు. మంగళవారం రాప్తాడు ఎమ్మెల్యే శ్రీ పరిటాల సునీతమ్మ గారి ఆదేశాలుమేరకునసనకోట గ్రామం లో %ూజ% కాలనీ ఉన్న ఇంటి స్థలాలను మరియు బీసీ కాలనీ లో ఉన్న లే అవుట్ ను మండల తహసీల్దార్ తో పాటు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ మరియు బీసీ ల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది ఆర్ ఐ, వీఆర్వో, సర్వేయర్ , టిడిపి నాయకులు దళిత సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు , హెచ్. ముత్యాలప్ప, కట్టుబడి రామాంజనేయులు ,శ్రీనివాసులు రామకృష్ణ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

**రాజన్నను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య**



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** దివంగత నేత, పేద ప్రజల గుండె చప్పుడు, పేదల పెన్నిధి, ఎవరి పేరు చెబితే ఆ సంక్షేమ పథకాలు ఇప్పుడు అమలు అవుతున్నాయో ఆయనే మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి. వైయస్సార్ వర్ధంతి వేడుకలు కళ్యాణదుర్గం పట్టణంలో మంగళవారం ఘనంగా జరిగాయి. అనంతపురం రోడ్డులోని పార్క్ లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ వైయస్సార్ ఓ ప్రభంజనం అని అన్నారు. రాజశేఖర్ రెడ్డి నవ్వులో స్వచ్ఛత, పిలుపులో ఆత్మీయతలు వుంటాయని కొనియాడారు. మాట తప్పని, మడమ తిప్పని గుణంతో వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. అంతటి మహానేతను కొల్పోయి 16 ఏళ్లు గడిచిపోయాయని, అయితే ఆ జ్ఞాపకాలు నేటికీ ప్రజల హృదయాల్లో చెరిగిపోలేదన్నారు. అంతేకాకుండా సంక్షేమ పథకాలలో పేదవాడికి వైద్యం అందించాలన్న, పేద విద్యార్థులు చదువుకోవాలన్నా, ఫీజు రియంబర్స్మెంట్ కావాలన్నా, రైతులకు సబ్సిడీ రుణాలు అందించారన్నారు. రైతుల్లో కళ్ళల్లో ఆనందం చూడడమే ఆనాటి రాజన్న పాలన కొనసాగింది అనడంలో సందేహం ఏమీ లేదు. అలాంటి నాయకుడు వైయస్సార్ భౌతికంగా దూరమైన ఆయన చూపిన బాటలో ప్రజానాయకుడిగా, ఆయన వారసుడుగా, పేద ప్రజల సేవకుడుగా సంక్షేమ సారథి, మాజీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి కొనసాగుతున్నట్లు తలారి రంగయ్య వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# కదిరిలో వినాయక నిమజ్జనోత్సవం










## ఘనంగా దిగవంత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి



అమడగూరు,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని బస్టాండ్ కోడెల నందు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ తనకంటి జయప్ప ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి 16వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సంద ర్భంగా జయప్ప మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరుపురాని మహా నేత,దేశ రాజకీ యాలను మార్చిన, అపర భగీరథుడు, రైతు బాంధవుడు, ఆరోగ్యశ్రీ ప్రధాత, విద్యా ప్రదాత, హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టును, ఆంధ్రప్రదేశ్ జల నాడి పోలవరం ప్రాజెక్టును ప్రారంభించి,ప్రజాహితానికి అంకితభావంతో తన ప్రాణాలను అర్పించి, ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయిందని,ఆయన ఆశీస్సులు మనపై ఉండాలని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి పొట్ట, పురుషోత్తం రెడ్డి, జడ్పీటిసి కవిత శివశంకర్ రెడ్డి, మాజీ కన్వీనర్ సూర్య నారాయణ రెడ్డి,మాజీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ శేషారెడ్డి, సర్పంచ్ లు రాజు. సురేంద్ర రెడ్డి, సద్దపల్లి సురేంద్ర రెడ్డి, ఆదినారాయణ,ఎంపిటిసి లు సురేంద్ర రెడ్డి, నాగరాజు, నారాయణ,మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నక్కల చిన్నప్ప, మహమ్మదాబాద్ సొసైటీ మాజీ చైర్మెన్ బొట్టు.ఆంజనేయులు,మాజీ బల్రజుల కార్పొరేషన్ డైరెక్టర్ సుధాకర్ రాజు, యస్.పాల్, నారాయణ స్వామి, మురళి, నవీన్ రెడ్డి,మొబైల్ సూరి, నరేష్, శివ,ప క్కిర్ రెడ్డి,దామోదర్ రెడ్డి,సీనియర్ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్ నబి పండుగ, ర్యాలీకోసం ముస్లిం ప్రజలందరూ సహకరించాలి - డిఎస్పీ ఏ శ్రీనివాస్



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలో జరగబోయే మిలాద్ ఉన్ నబి పండుగ మరియు ర్యాలీ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా, సజావుగా సాగుటకు గాను, గుంతకల్లు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో డిఎస్పీ ఏ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముస్లిం మత పెద్దలు, పీస్ కమిటీ సభ్యులు మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ర్యాలీ సందర్భంగా ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని, మతసామరస్యానికి ప్రతీకగా కార్యక్రమం సజావుగా కొనసాగడానికి ముస్లిం ప్రజలు, యువత, పెద్దలు మరియు కమిటీ సభ్యులు సహకరించాలన్నారు. ర్యాలీ సమయంలో చిన్నపిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, మోటార్ సైకిళ్లలో సైలెన్సర్లు తీసివేసి అధిక శబ్దం చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు మనోహర్, మస్తాన్, ప్రవీణ్ కుమార్, ఎస్సైలు కొండయ్య, రాఘవేంద్రప్ప, పి ఎస్ ఐ గాయత్రి, ప్రభుత్వ ఖాజీలు రజాక్ సాబ్, సత్తార్ సాబ్, అంజుమన్ కమిటీ చైర్మన్ రిటైర్డ్ డిఎస్పీ జాఫర్ సార్ మరియు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## యువత ఆధ్వర్యంలో ఏకదంత వినాయక నిమర్జనం



కనేకల్లు, మేనేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రంలోని ఉరవకొండ రోడ్డు నందు వెలసిన శ్రీ ఏకదంత గణపతి శ్రీ ఏకదంతా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన శ్రీ వినాయక స్వామికి ఏడు రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఏడవ రోజైన మంగళవారం శ్రీ వినాయక స్వామి విగ్రహాన్ని ట్రాక్టర్ పై ఉంచి ప్రత్యేకంగా అలంకరించి డిజె సౌండ్ పాటలతో పట్టణ ప్రధాన వీధుల గుండా దిగువ గేర్ వరకు వెళ్లి తుంగభద్రా హెచ్ఎల్సీ కాలువ నందు నిమజ్జనం నిర్వహించారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు మధ్య నిమర్జనం కార్యక్రమం నిర్వహించారు.

## ఉక్కు ఫ్యాక్టరీని తరలిస్తే ఉద్యమిస్తాం

### రాష్ట్రంలో ప్రైవేట్ పరం పాలన అంటూ విమర్శ

### ఈ నెల 4న విశాఖ పట్నంలో సమైక్య ఉద్యమం



లేపాక్షి, మేజర్ న్యూస్ : ఎంతో మంది మహాను భావులు విశాఖ పట్నంలో ఉన్న ఉక్కు కర్మాగారం సాధిం చుకుంటే కూటమి ప్రభుత్వం ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటు పరం చేయడానికి సమయత్త మవు తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆరోపించారు. మంగళ వారం లేపాక్షి లోని ఏపీ టూరిజం గెస్ట్ హౌస్ నందు ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేస్తే రాష్ట్ర చరిత్రలో చంద్రబాబు నాయుడు చరిత్ర హీనుడు అవుతాడని, అంతే కాకుండా రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలో యూనివర్సిటీలను కూడా ప్రైవేటుపరం చేసి వాణిజ్యపరంగా వాడుకోవడం జరిగిం దని తెలిపారు. విశా ఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటు పరం చేయకుండా ఈనెల 4వ తేదీన విశాఖపట్నంలో కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు రాజకీయ నాయకుల, నాయ కులతో సమైక్య ఉద్యమాన్ని చేపడ తామని ఆయన హెచ్చరించారు. విశాఖ ఉక్కు ఆంధ్ర హక్కు అనే విధానంతో ఉక్కు ఫ్యాక్టరీని కాపాడు కోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఏపీ టూరిజంను కూడా ప్రైవేట్ పరం చేయ డానికి సమాయత్త మవుతున్నారని రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందడానికి ఎన్నో అవకాశాలు ఉన్నప్ప టికీ ప్రైవేటుపరం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కేరళ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని ఎంతో అభివృద్ధి చేశారని పర్యాటకులకు ఆహ్లాద కరమైన వాతావరణం తీర్చిదిద్దినట్టు తెలిపారు టూరిజంను ప్రైవేటుపరం చేయ కుండా అందుకు వ్యతిరేకంగా ఈనెల 14న విజయవాడ నగరంలో పర్యాటక రంగం అధికారులు ప్రజా సంఘాలు కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వ హిస్తామని పేర్కొ న్నారు. గత ప్రభుత్వం లో పరిపాలన గాడి తప్పిందని కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టిందని ప్రచారం చేసుకుంటున్నారు. తప్పు ఆచరించడం ఎక్కడ కనిపించలేదు ఎరువులు కొరత తీవ్రంగా ఉందని యూరియా ఒక బ్యాగును 260 రూపాయలు ఉండగా 500 రూపాయలకు బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్నారని, డిఏపి100నుంచి 200 వరకు అదనంగా తీసుకుం టున్నారని ఎరువులు బ్లాక్ మార్కెట్ పోతుంటే ఏమి చర్యలు తీసుకుంటున్నారు. ప్రశ్నించారు అధి కారంలో ఉన్నప్పుడు ఒక మాట ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట చెప్పే అలవాటు చంద్రబాబుకి ఉందని తెలిపారు. ఈ కార్య క్రమంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కాటమయ్య, తో పాటు జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, మండల కార్యదర్శి గౌతమ్ సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## రైతు బిడ్డను వరించిన వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ పదవి

### అంచలంచెలుగా రాజకీయ రంగప్రవేశం

### పి యాలేరు వ్యవసాయ సహకార సంఘం సొసైటీ డైరెక్టర్ గా గడుపూటి కృష్ణమోహన్ చౌదరి



ఆత్మకూరు, మేజర్ న్యూస్: గ్రామ టిడిపి యువ నాయకుడుగా రాజకీయరంగ ప్రవేశం చేసిన యువ మోతుబరి రైతు గడుపూటి కృష్ణమోహన్ చౌదరి మండల ప్రజలందరికీ సుపరిచితుడే. రాప్తాడు నియోజకవర్గం ఏర్పడిన వాటి నుండి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సారథ్యంలో మండల తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక పదవులు చేపడుతూ, గతంలో వడ్డీపల్లి తలుపూరు మండల ప్రాదేశిక ఎన్నికల్లో తన భార్య గడుపూటి రమాదేవి రంగ ప్రవేశం చేయించి, అధిక మెజార్టీతో గెలుపొంది, అప్పటి ప్రభుత్వ హాయంలో, తలుపూరు వడ్డిపల్లి గ్రామాల్లో కుల అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ, మంచి పేరు గడించాడు. తర్వాత మండల టిడిపి కన్వీనర్ గాను బాధ్యతలు చేపట్టారు. సామాజిక కమ్మ వర్గానికి చెందిన కృష్ణమోహన్ చౌదరి వడ్డీపల్లి గ్రామంలో నారాయణప్ప లక్ష్మీదేవి మదం పంతులుకు మూడవ కుమారుడు. గ్రామంలో కమ్మ సామాజిక వర్గం చెందిన కుటుంబాలు తక్కువ ఉన్నప్పటికీ, ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాల వారితో అవినాభావ సంబంధం ఏర్పాటు చేసుకొని, వ్యవసాయ పనులు మొదలుకొని, తెదేపా కార్యక్రమాల్లో అందరితో కలిసి సాధారణంగా తిరిగేవారు. మీరు పెద్ద అన్న మాజీ చౌక ధాన్యపు డిపో డీలర్ గా మండలంలో మంచి పేరు గడించడంతో, కృష్ణమోహన్ చౌదరి రాజకీయంగా చిరకాలములోనే మంచి పేరు సంపాదించారు. గతంలో రాజకీయ ఎన్నికల నేపథ్యంలో కూడా తెదేపా విజయం కోసం అహర్నిశలు కృషి చేసి ప్రస్తుతం 2025 జరిగిన శాసనసభ ఎన్నికల్లో పరిటాల సునీతమ్మ గెలుపు కోసం, కష్టపడి పని చేశారు. దీంతో కార్యకర్తల నాయకులకు కృషిని గుర్తించి తెదేపా ఉన్నత స్థాయి, నాయకుల ఆమోదం మేరకు, ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, యువ నాయకుడు పరిటాల శ్రీరామ్ టిడిపి మండల ఇన్చార్జ్ ధర్మవరపు బాలాజీ సహకారంతో పడమటి యాలేరు వ్యవసాయ సహకార సంఘం సొసైటీ డైరెక్టర్ గా కొద్దిరోజుల్లోనే ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు తెదేపా కుటుంబ సభ్యుల నుండి విశ్వసనీయ సమాచారం. ఏదేమైనా తెదేపా పార్టీ కోసం కృషి చేస్తున్న ప్రతి ఒక్కరిని గుర్తించి పదవులు కట్టబెడుతున్నట్టు సమాచారం.

## సూపర్ సిక్స్ పథకాలు - సూపర్ హిట్

### నేటి సూపర్ హీరో చంద్రబాబే - మండల కన్వీనర్ శ్రీనివాసులు




ఆత్మకూరు, మేజర్ న్యూస్ : సంక్షేమం, అభివృద్ధిని తమ తేదేపాముఖ్యమంత్రి చంద్రబాబు రెండు కళ్ళుగా భావిస్తున్నారని మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు అన్నారు. ఎన్నికలకు ముందు తమప్రభుత్వం ప్రకటించిన "సూపర్ సిక్స్" పథకాలు అసాధ్యమని కొందరు ఎగతాళి చేశారని, కానీ వాటన్నింటినీ అమలు చేసి చూపిస్తున్నామని, అవి ఇప్పుడు "సూపర్ హిట్" అయ్యాయని అయన హర్షం వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వారిని ఎంతో ఆనందానికి గురిచేస్తోంది. దీనితో మహిళలు రాష్ట్ర యావత్తు బస్సు ప్రయాణాలు చేస్తూ, ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రతి కుటుంబానికి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాం. దీనితో కుటుంబసభ్యులందరు సకాలంలో గ్యాస్ సిలెండర్ కొరత లేకుండా, ఎంతో సంతోషం గా జీవనం చేస్తున్నారని చెప్పవచ్చును. రాష్ట్రంలోని 40,000 హెయిర్ కటింగ్ సెలూన్లకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం. దీనితో కొన్ని వేల నాయీబ్రాహ్మణ కుటుంబాలు సంబరాలు జరుపుకుంటున్నాయన్నారు. అన్నదాత - సుఖీభవ కింద రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామన్నారు. అప్పులు చేసి సంక్షేమం చేయడం కాదని, సంపద సృష్టించి ఆ ఆదాయాన్ని ప్రజలకు పంచడమే తమ విధానమని తమ నేత ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారని పేర్కొన్నారు. వైసిపి పాలన పై విమర్శలు గత ఐదేళ్ల వైసీపీ పాలనపై తీవ్రస్థాయి లో విమర్శలు టిడిపి కన్వీనర్ శ్రీనివాసులు గుప్పించారు. ఆయన మాటల్లో వైసీపీ ప్రభుత్వం అరాచక పాలనను నడిపి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిందని, అభివృద్ధికి అడ్డంకులు సృష్టించి అమరావతిపై దుష్ప్రచారం చేస్తూ పెట్టుబడిదారులను తరిమికొట్టిందని ధ్వజమెత్తారు. నేర చరిత్ర కలిగిన వారిని రాజకీయాల్లోకి తీసుకువచ్చి విష రాజకీయాలను ప్రోత్సహించారని ఆరోపించారు. ముఖ్యంగా, సోషల్ మీడియాలో మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసే వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. తమ రాజకీయాలు విజన్తో కూడినవైతే, వైసీపీ రాజకీయాలు క్రిమినల్ ధోరణిలో ఉన్నాయని పోల్చారు. ప్రజల సహకారంతో రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపించి, అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని శ్రీనివాసులు స్పష్టం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : మండలం ఒంటిమిద్ది గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్కూల్లో భోజనం సరిగా లేదంటూ ప్రభుత్వం సరఫరా చేసిన బ్యాగులు చినిగిపోతున్నాయంటూ ఇప్పటికంటే గత ప్రభుత్వంలోనే సౌకర్యాలు మెరుగుగా ఉన్నాయంటూ జిల్లా పరిషత్ చైర్మన్ కు ఒంటిమిది విద్యార్థులు తమ గోడును తెలుపుకున్నారు. జడ్పీ చైర్మన్ గిరిజమ్మ మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి భోజన సదుపాయంపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మారుతమ్మ ఆంజనేయులు, వై కా పా కార్యకర్త బిక్కి హరి, టౌన్ కన్వీనర్ సుధీర్, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.



## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**నిగమా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** నిగమా ఫౌండేషన్, మై భారత్, ప్రగతి పధం యూత్ అసోసియేషన్, కే హేచ్ మైండ్ కేర్ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శ్రీ శంకరానందగిరి జూనియర్ కళాశాల నందు యువతకు నషాముక్త యువ ఫర్ వికసిత భారత్ కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల నివారణ మొబైల్ అడిక్షన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మై భారత స్టేట్ కోఆర్డినేటర్ బిసాతి భరత్, నిగమా ఫౌండేషన్ సహా వ్యవస్థాపకురాలు వసుంధర, కరస్పాండెంట్ కె. హరికుమార్, ప్రిన్సిపాల్ డి.బి.ఆర్. యస్ వరప్రసాద్, ఆ నలుగురు సేవా సమితి వ్యవస్థాపకులు మంజుల వెంకటేష్, కెహెచ్ మైండ్ కేర్ హాస్పిటల్ వ్యవస్థాపకులు డా గరుగు బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ ఆర్.వి.ఎస్. ప్రభాకర్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచంలో యువత అంతా మాదక ద్రవ్యాలకు మరియు సెల్ ఫోన్ కి బానిస అయ్యి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఇందులో బాగంగా నిగమా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ పరివర్తన్ అనే నినాదంతో యువత కు అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే యువత మొబైల్ ఫోన్ కు అలాగే సామాజిక మాధ్యమాలకు ఎక్కువగా బానిస కాకుండా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాల పై మీ కుటుంబ సభ్యులకు మరియు మీ మిత్రులకు తెలియజేసి వాటి బారిన పడకుండా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత జయమారుతి, ప్రగతి పధం యూత్ అసోసియేషన్ సభ్యులు అంబరీష్, మరియు అధ్యాపకులు యువతీ యువకులు పాల్గొన్నారు.

## కుందుర్పిలో ఘనంగా వైయస్సార్ వర్ధంతి



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్ఆర్ విగ్రహం ముందు వైసీపీ మండల కన్వీనర్ కురుబ హనుమంత రాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అనేకమంది వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు వైసిపి నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా సమస్యలు తెలిసిన వ్యక్తిగా కుల, మత, రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రజలందరికీ వారి అవసరాలను తెలుసుకొని అనేక సంక్షేమ ఫలాలను నేరుగా ప్రజలకు అందిస్తూ మంచి పరిపాలన కొనసాగించిన రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల గుండెలలో దేవుడిగా నిలిచిపోయారన్నారు. ఆయన ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల ఫలాలను పొందిన ప్రజలు ఆయను జీవితంలో మరచిపోలేరన్నారు. ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, రాష్ట్రప్రజలకు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు సత్యనారాయణ శాస్త్రి, సుదర్శన్ రెడ్డి, అతావులా, పెద్ద ఓబులేష్, మాజీ జెడ్పిటిసి రాజగోపాల్, మహిళ నాయకురాలు నాగలక్ష్మి, సర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి, డాక్టర్ ఈరన్న, గార్మెంట్ గోపాల్, శీర్ల మంజునాథ్, కురుబ లచ్చన్న, నరేష్, వై మంజునాథ్, అనేక మంది వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అఖిల భారత మేయర్ల సదస్సులో అనంత మేయర్ వసీం



**అనంతపురం, మేజర్ న్యూస్ :** హర్యానాలోని కర్నాల్ లో జరిగిన అఖిల భారత మేయర్ల సదస్సులో అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం పాల్గొన్నారు. రెండు రోజులపాటు జరిగే సమావేశం మంగళవారం ప్రారంభం అయింది. కర్నాల్ మేయర్ రేణు బాల గుప్త ఆధ్వర్యంలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ 53వ వార్షిక సమావేశము జరిగింది. భారత ప్రభుత్వం పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారతదేశంలోని 21 రాష్ట్రాల నుంచి 70 మంది వరకు మేయర్లు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ నుంచి అనంతపురం మేయర్ వసీం తో పాటు కర్నూలు మేయర్ రామయ్య కూడా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా పలువురు మేయర్లు ఆయా నగరాల్లో చేపట్టినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను చర్చించుకోవడానికి రాబోవు రోజుల్లో ఆయా నగరాల్లో చేపట్టబోతున్నటువంటి కార్యక్రమాల గురించి కూడా ప్రస్తావనకు వచ్చాయని మేయర్ వసీం తెలియజేశారు. అనంతపురం నగరంలో చేపట్టిన రోడ్లు, అమృత పథకం ద్వారా చేపట్టినటువంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించామన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి హయాంలో సచివాలయం వ్యవస్థ వల్ల ప్రజలకు ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించే విధానం గురించి వివరించామన్నారు. అనంతపురం నగరంలో అర్బన్ హెల్త్ సెంటర్ల నిర్మాణం తో పాటు, నాడు నేడు ద్వారా పాఠశాలల్లో కల్పించిన అధునాతన సౌకర్యాలు, నిర్మాణాలు గురించి మేయర్ల చర్చా వేదికలో వివరించామన్నారు. భారత దేశంలోని వివిధ నగరాల్లో చేపట్టినటువంటి అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆయా ప్రాంతాల్లోని మేయర్లు వివరించడంతోపాటు అనంతపురం నగరంలో చేపట్టినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు కూడా వివరించడానికి అవకాశం రావడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు. ప్రధానంగా ఆయా నగరాల్లో అందుబాటులో ఉన్నటువంటి నిధులతో స్వచ్ఛత, మురుగు కాలువల నిర్మాణాలు, రోడ్లకు ప్రాధాన్యత ఇస్తున్నారని కేంద్రం నుంచి వచ్చే నిధులతో పెద్ద పెద్ద పనులు చేయడానికి నిధులు ఉపయోగించుకుంటున్నారన్నారు.

## పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన మహా గొప్ప వ్యక్తి హరికృష్ణ

**: ఎమ్మెల్యే సురేంద్రబాబు**

**ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు**

**సామాజిక, సినీ రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ ఒక సంచలనం - ఎమ్మెల్యే సురేంద్రబాబు**



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** నందమూరి హరికృష్ణ తెలుగుదేశం పార్టీ కోసం అంకితభావంతో ఆహరిశలు పనిచేసిన మహా గొప్ప వ్యక్తి అని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. పట్టణంలోని ప్రజావేదిక లో హరికృష్ణ 69వ జయంతి వేడుకలు ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ కీర్తి శేషులు నందమూరి హరికృష్ణ రాజ్యసభలో తెలుగువారి ఆత్మగౌరవం కాపాడడం కోసం తెలుగులోనే మాట్లాడిన మహా నాయకుడు అని అన్నారు. టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారకరామా రావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన సమయంలో చైతన్య రథానికి వారధిగా పనిచేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్యాబినెట్లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా, హిందూపూర్ ఎమ్మెల్యేగా పోలిట్ బ్యూరో సభ్యునిగా పనిచేసే పార్టీని బలోపేతానికి చేయడానికి అహర్నిశలు శ్రమించారని నందమూరి హరికృష్ణ ఎమ్మెల్యే కొనియాడారు. అనంతరం హరికృష్ణ చిత్రపటానికి జయంతి సందర్భంగా నివాళులర్పించారు. ఇదే సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 54వ పుట్టినరోజు వేడుకలను ప్రజా వేదికలో జనసేన, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో కలిసి ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి కొరకు, గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ గ్రామీణ నీటి సరఫరా, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రిగా, కూటమి ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు బాల్యం రాజేష్, రాజు, వాల్మీకి రాష్ట్ర డైరెక్టర్ వై పి రమేష్, కళ్యాణదుర్గం రూరల్ కన్వీనర్ గొల్ల వెంకటేష్, అనిల్ చౌదరి, కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు, కోనంకి రాజశేఖర్, పట్టణ కన్వీనర్ శర్మస్ వలి, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన విశ్వనాథ్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు..

**పరమేశ్వరుడికి భస్మాభిషేకం...**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్ సూచనలతో జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన నగర కార్యదర్శి విశ్వనాథ్ ( స్వామి) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం అనంతపురం లోని శివాలయంలో పవన్ కళ్యాణ్ పేరిట పరమేశ్వరుడికి బస్మాభిషేకం నిర్వహించారు. పవన్ కళ్యాణ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకో వాలని, రాజకీయంగా మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు విశ్వనాథ్ తెలిపారు. ఆలయ అర్చకులు పవన్ కళ్యాణ్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## బెలుగుప్ప ఎస్డబ్ల్యూ పిసిషెడ్‌ను పరిశీలించిన జడ్పీ సీఈవో



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అంకంపల్లి గ్రామంలో ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ ను జెడ్పి సీఈవో శివ శంకర్ మంగళవారం పరిశీలించారు. అనంతరం గ్రామంలో చెత్త సేకరణ మరియు తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట గురించి గ్రామ ప్రజలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించి డ్రైనేజీలు, రోడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఈఓఆర్డి శివరంజని, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, నాయకులు నరేంద్ర పురుషోత్తం, ఈశ్వరయ్య, కిష్టయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మారెమ్మ జాతరలో టిడిపి నేత ధర్మతేజ్

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం జరిగిన మారమ్మ జాతర కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దేవినేని ధర్మతేజ్ పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జరిగే మారమ్మ జాతర కార్యక్రమంలో భాగంగా మలయనూరు, వడ్డీపాళ్యం, మయదార్లపల్లి గ్రామాలలో మంగళవారం కన్నుల పండుగ జాతర కార్యక్రమం జరిగింది. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు విచ్చేసిన ధర్మతేజ్ మారెమ్మ దేవాలయాల్లో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని దేవి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జన్మనిస్తూ తల్లి, జన్మిస్తూ శిశువు మరణాలు... సమూలంగా నిర్మూలించాలి




జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఈబి దేవి

వజ్రకరూర్, మేజర్ న్యూస్ : జన్మనిస్తూ తల్లి, జన్మిస్తూ శిశువు మృతి చెందడం ఎక్కడ జరగకుండా వాటిని సమూలంగా నిర్మూలించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఈబి దేవి సూచించారు. వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ తేజస్వి ఆధ్వర్యంలో ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించగా జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ ఈబీ దేవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామస్థాయిలో మాత శిశు సంరక్షణపై ఆశాలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. ముఖ్యంగా గర్భవతులు, బాలింతలకు పోషక విలువలు, రక్తహీనత నిర్మూలనపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు సురక్షితం అన్న విషయాన్ని వారికి తెలపాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వైద్య సేవల పట్ల అలసత్వం ప్రదర్శించకుండా, నిరుపేదలకు అవి సక్రమంగా అందే విధంగా ఆశాలు కృషి చేయాలన్నారు. వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బందితో ఆశాలు అందుబాటులో ఉండి గ్రామాల్లో గర్భిణులు, బాలింతలకు ఆరోగ్య విషయాలపై విస్తృత అవగాహన పెంచాలన్నారు. ప్రతి నెల క్రమం తప్పకుండా వారు ఆరోగ్య పరీక్షలు చేయించుకునేలా తమ వంతు బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లా వైద్యాధికారిణి తొలుత ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులు, వార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సర్దార్ వలి, సిహెచ్ఓ లక్ష్మీదేవి, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్లు నాగ శంకర్, సుశీలమ్మ, ఫార్మసిస్ట్ రామచంద్రనాయక్, హెల్త్ అసిస్టెంట్ లు పద్మావతి, భ్రమరాంబ, ప్రభావతి, జయమ్మ, వనజ్యోతి, జ్యోతి, సంపత్ కుమార్, నాగరాజు ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్పి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన వైసిపి నాయకులు



పామిడి, మేజర్ న్యూస్ : మండలంలో గుంతకల్లు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు సంక్షేమ ప్రదాత, అభివృద్ధి విధాత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా వైయస్సార్సీపి ఆర్గనైజేషనల్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి, టౌన్ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ రామకృష్ణ నాయక్ లు కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, పట్టణ, మండల కన్వీనర్లు, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జీ లు, మైనారిటీ నాయకులు, సీనియర్ నాయకులు, కోఆప్షన్ సభ్యులు, అనుబంధ విభాగాల నాయకులు, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

## యర్రగుంట ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన అధికారులు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల పరిధిలోని యర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా లెప్రోసి అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ మంగళవారం తనిఖీ నిర్వహించారు. యర్రగుంటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి లెప్రోసీ, క్షయ మరియు ఎయిడ్స్ గురించి ప్రజలకు ఆశ వర్కర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్యారా మెడికల్ అధికారులు నాగన్న, రమణలు డిప్యూటీ ప్యారా మెడికల్ అధికారులు నీలకంఠ, ఫిసియో తెరపిస్ట్ శేషాద్రి, ఎస్ టి ఎల్ ఎస్ సత్యనారాయణ, ఎస్ టి ఎస్ అశోక్, మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి చల్లా శ్రీలక్ష్మి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ యన్, ఈశ్వరయ్య, సూపర్వైజర్ రుక్మిణి, పబ్లిక్ హెల్త్ నర్స్ చిలకమ్మ, ఏ ఎన్ ఎం లు, ఎమ్మెల్ హెచ్ పి లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## మరణం లేని మహారాజు మా రాజన్న

### వైయస్సార్ వర్ధంతి వేడుకల్లో గువ్వల శ్రీకాంత్ రెడ్డి



శింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్: భౌతికంగా లేకపోయినా జన హృదయాల్లో ప్రజాసేవతో చిరకాలం నిలిచిపోయిన మరణం లేని మహారాజు మా రాజన్న అని వైసిపి బి కే ఎస్ మండల అధ్యక్షుడు గువ్వల శ్రీకాంత్ రెడ్డి తన అభిప్రాయం వ్యక్తం చేశారు. బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా చెరువు కట్ట దగ్గర ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైఎస్ఆర్పి శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని బుక్కరాయసముద్రం వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు గువ్వల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి "జోహార్ వైయస్సార్... జోహార్ వైయస్సార్" అంటూ ఘనంగా స్మరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ.. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో పేదల పాలనకు ఆదర్శంగా నిలిచారని, ఆయన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. అంతేకాకుండా రైతుల సంక్షేమం కోసం ఎన్నో మరుపురాని మరవలేని కార్యక్రమాలు చేపట్టారని ఆయన రైతు బాంధవుడిగా చిరస్థాయిగా మిగిలిపోయాడని అలాంటి మహానేత మన మధ్య లేకపోవడం ఎంతో విచారించదగ్గ విషయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు, కరువు సీమలో పంటలు పండించుకోవడానికి నీరు లేక ఎందరో రైతన్నలు ఎదురుచూస్తున్న తరుణంలో జల యజ్ఞం లాంటి ఒక యజ్ఞాన్ని ప్రారంభించి ఆంధ్రప్రదేశ్లో రైతన్నల పాలిట రైతు బాంధవుడిగా చిరస్థాయిగా నిలిచిపోయాడని అలాంటి గొప్ప వ్యక్తి ఇంకెవరు లేరని వైయస్సార్సీపి పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. కొంతమంది నాయకులు వ్యవసాయం దండగ అనే పేర్కొంటుంటే కాదు కాదు వ్యవసాయం ఒక పండుగని చాటిచెప్పిన మహనీయుడు మా రాజన్న అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. మారాపురాని ఆ మహానేతకు అశ్రు నయనాలతో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. జోహార్ వైయస్ఆర్ జోహార్ వైయస్ఆర్ అంటూ నినాదాలతో ఆ ప్రాంగణమంతా కన్నీటి పర్యంతంగా మారింది అంటే ఇంకా ఆ మహా నాయకుడు మీద ప్రజలకు ఎంత మమకారం ఉందో అని చూసినవారికి అనిపించక మానదు. ఈ కార్యక్రమంలో ముత్యాల శ్రీనివాసులు, పూల నారాయణస్వామి, జడ్పిటిసి నీలం భాస్కర్,బూసి, రాచ మల్లు నాగరాజు, వరికూటి కాటమయ్య, పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా కార్యకర్తలు సంబరాలు

### ముఖ్యఅతిథిగా పూలరమణ కూటమి నాయకులు



పామిడి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో జన సైనికుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనటువంటి పూలరమణ, బి శ్రీనివాసులు రెడ్డి, గౌస్ పీరా, బిజెపి మండల అధ్యక్షుడు అంజి నాయక్ లు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమితో చేయి కలిపి రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఒక అడుగు వెనుక వేసి అందర్నీ కలుపుకుపోయిన వ్యక్తి ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ ఇలాంటి నాయకుడు జన్మదిన వేడుకల్లో మేము ముఖ్య అతిథులుగా పాల్గొనడం చాలా సంతోషమని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఒక పండుగ వాతావరణము కూటమి నాయకులందరూ రాష్ట్ర విపరీత మంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జరుపుకుంటుంటే కొంతమంది గిట్టని వారు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. ఆరోపణలు పక్కనపెట్టి అభివృద్ధిలో కలిసి నడుస్తున్నటువంటి కూటమి ప్రభుత్వానికి ఆ రోజుల్లో పవన్ కళ్యాణ్ ఎంత కష్టపడ్డారో ఈరోజు అంత ఆదరణ వచ్చిందంటే పవన్ కళ్యాణ్ వారి అభిమానులు చేసే సేవా కార్యక్రమాలను చూసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా పవన్ కళ్యాణ్ గురించి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఏది ఏమైనా పామిడి పట్టణంలో జనసైనికులు జన్మదినం సందర్భంగా పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్ వైస్ చైర్మన్ కొట్టమాలిక్, సింగల్ విండో, డైరెక్టర్ బాషా జనసేన పార్టీ నాయకులు జీవన్ కుమార్, బాలాజీ, పవన్ శెట్టి, గోపీనాథ్, నాగయ్య, వక్కల ఉమా విజయ్ జ్యోతి గుత్తి జనసేన అధ్యక్షులు వెంకటేష్, వక్కల అనిత విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శులు షేక్షకరూర్ జగదీష్, లాలు స్వామి, జమీర్, కాజా, లాయర్ సతీష్, వడ్డే రాము, ఆటో సిద్ద, సూర్య, వడ్డే రామాంజనేయులు, రవికుమార్, మాజీ కౌన్సిలర్ భాష, కొండాపురం రఫీ, అగదాల రామాంజనేయులు, పసుపులేటి సురేష్, శ్రీరాములు, కుమార్, లక్ష్మీదేవి, పవన్ కుమార్, కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజన్నకు ఘన నివాళి



కంబదూరు, మేజర్ న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కీర్తిశేషులు మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా కంబదూరు మండల కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ నందు ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి వైఎస్ఆర్సిపి నాయకులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ములకనూరు తిమ్మరాయుడు, జిల్లా బూతు విభాగం కార్యదర్శి నీలి శంకరప్ప, జిల్లా డాక్టర్ల విభాగం అధ్యక్షుడు డాక్టర్ బొమ్మయ్య, కళ్యాణదుర్గం మాటీవీ విభాగం అధ్యక్షుడు కిరణ్, మైనార్టీ విభాగం అధ్యక్షుడు దాదు, జడ్పిటిసి గుద్దెళ్ళ నాగరాజు, మండల ఎంపీపీ లక్ష్మీదేవమ్మ తనయుడు భీమేష్, మండల కన్వీనర్ కదిరిదేవరపల్లి హనుమంత రాయుడు, కంబదూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ పద్మవతమ్మ భర్త తిమ్మప్ప, టౌన్ కన్వీనర్, వడ్డే వెంకటప్ప, సీనియర్ నాయకులు రఫీ, కో ఆప్షన్ మెంబర్ ఫయాజ్, రాళ్ళ అనంతపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అమర్, మీసేవ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి మల్లూరు వేంకటేసులు, మల్లేష్, వార్డు మెంబర్ ఈడిగ పవన్, కావేటి నాగార్జున, మాజీ వార్డు మెంబర్ మల్లికార్జున, రామస్వామి, రాజు, ఒంటారెడ్డి పల్లి, హనుమంతరాయుడు, శ్రీనివాసులు, ఈడిగ హరి, ఫయాజ్, మారుతి, ఓబులపతి, ఖాజా, రవి, లోకేష్, కొమ్ము హనుమంతరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## చదరంగ క్రీడాకారుడు చిచ్చర పిడుగు శ్యామ్యూల్ స్టీఫెన్ నోబుల్‌కు ఘన సన్మానం

### రేస్ అకాడమీకి స్పాన్సర్ చేయనున్న అమిలినేని



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : చదరంగపు క్రీడల్లో చిచ్చర పిడుగుగా పేరుపొందిన పిడుగు శ్యామ్యూల్ స్టీఫెన్ ను కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రానికి చెందిన శ్యామ్యూల్ స్టీఫెన్ నోబుల్ చదరంగం క్రీడాకారుడు 2019 నుంచి రాష్ట్రంలో జరిగిన అండర్ 10, అండర్ 11, అండర్12, అండర్ 13 ఏజ్ గ్రూప్ లో స్టేట్ చాపియన్, హైదరాబాద్ లో ఇంటర్ నేషనల్ వి4 టోర్నమెంట్ లో చాంపియన్, నేషనల్ స్కూల్ 2025 జనవరిలో ఈస్ట్ గోదావరిలో జరిగిన పోటీల్లో మొదటి స్థానం సాధించాడు. అబుదాబిలో 60 దేశాలు పాల్గొన్న %డీ% క్యాటగిరి టోర్నమెంట్ లో చాంపియన్ గా నిలిచాడు. ఇండియా తరుపున అషియన్ కంట్రీస్ టోర్నమెంట్ లో పాల్గొనాల్సి ఉంది. తదుపరి జరిగే ఓపెన్ టోర్నమెంట్ల కోసం మెరుగైన శిక్షణ తీసుకోవడం కోసం హైదరాబాద్ లోని ఉత్తమ చెస్ అకాడమీ రామరాజు చెస్ అకాడమీ (రేస్)కి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు 5లక్షల రూపాయలు ఎస్ఆర్బీ ట్రస్ట్ తరుపున స్పాన్సర్ చేశారు. అతని ఖర్చుల కోసం 50వేల రూపాయలను అందించి ఎస్ఆర్బీ కార్యాలయంలో ఘనంగా చెస్ చిచ్చర పిడుగు శ్యామ్యూల్ స్టీఫెన్ నోబుల్ ను సన్మానించి ఉత్తమ ఆట తీరు కనపర్చి అంతర్జాతీయ పోటీల్లో చాంపియన్ గా నిలవాలని ఆకాంక్షించారు.

# ప్రజా హృదయ నేత వైఎస్ఆర్

## వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

## రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

## ఘనంగా వైఎస్ఆర్ 16వ వర్ధంతి



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి.. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చెరగని జ్ఞాపకంగా మిగిలారని మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. మహానేత వైఎస్ఆర్ 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా టాస్క్‌ఫోర్స్ సభ్యులు రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో పారిశుద్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హాజరై కార్మికులకు దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్ఆర్ మరణించి 16 ఏళ్లయినా తెలుగు ప్రజలు ఆయనను మరువలేదన్నారు. ఆయన పరిపాలించిన విధానం వల్లే ఇది సాధ్యమైందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జలయజ్ఞం చేపట్టి అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేసిన ఘనత వైఎస్ఆర్‌ది అన్నారు. రాయలసీమకు అనంత వెంకటరెడ్డి హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ద్వారా 2012 నుంచి కృష్ణా జలాలు వస్తున్నాయంటే అది వైఎస్ఆర్ చొరవ వల్లేనన్నారు. ఆరోగ్య శ్రీ పథకం తెచ్చి ఎంతో మందికి పునర్జన్మ ఇచ్చారని, ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకం వల్ల ఎంతో మంది నిరుపేదలు ఉన్నత విద్యనభ్యసించి జీవితంలో స్థిరపడ్డారని గుర్తు చేశారు. అనంత రైతాంగం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. అదేవిధంగా మహానేత రాజన్నను స్ఫూర్తిగా తీసుకున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్.. ప్రతి ఏడాది చేపడుతున్న సేవా కార్యక్రమాలను మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి ప్రశంసించారు.

**మనసున్న మహారాజు వైఎస్ఆర్ : రమేష్ గౌడ్ :**

తెలుగు ప్రజలు ఉన్నంత వరకు వైఎస్ రాజశేఖరరెడ్డిని మరచిపోరని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా టాస్క్‌ఫోర్స్ సభ్యులు రమేష్ గౌడ్ పేర్కొన్నారు. కాలం తనలో కలిపేసుకుంటే.. లోకం గుండెల్లో దాచేసుకుందని.. రాజన్నకు సాటి లేరెవరూ.. అంటూ ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. మహానేత మన మధ్య భౌతికంగా లేకపోయినప్పటికీ ఆయన ఆశయాలు, ఆకాంక్షలు, ఆయన చేసిన పనులు, ముఖ్యంగా పేదలకు చేసిన సేవలు సజీవ సాక్ష్యాలుగా మనముందు ప్రతిధ్వనిస్తున్నాయన్నారు. పేదల సంక్షేమం కోసమే ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. దివంగత నేత వైఎస్ఆర్ ఆశయ సాధన కోసం తమ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా అందిపుచ్చుకుని పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. రాజన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేస్తారన్నారు. ఆయన వర్ధంతి రోజు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, మాజీ రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న, మాజీ ఏడీసీసీబీ చైర్మన్ పామిడి వీరా, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్‌లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కరరెడ్డి, నగర అధ్యక్షులు చింతా సోమశేఖరరెడ్డి, బూత్ కమిటీ జిల్లా కన్వీనర్ ఎద్దుల అమర్‌నాథ్‌రెడ్డి, వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెన్నోబులేసు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు లబ్బే రాఘవ, వైసీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్‌రెడ్డి, సాంస్కృతిక విభాగం జోనల్ అధ్యక్షులు రిలాక్స్ నాగరాజు, కార్పొరేటర్లు నాగార్జునరెడ్డి, శ్రీనివాసులు, కమల్‌భూషణ్, వైఎస్ఆర్ ఎస్‌యూ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీదేవిరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కృష్ణవేణి, నగర అధ్యక్షురాలు శ్రీలేఖ, రాధా యాదవ్, శోభ, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బెస్త వెంకటేశ్, జిల్లా కార్యదర్శి బాలాజీ, ప్రచార విభాగం ప్రధాన కార్యదర్శి ఇదయతుల్లా, బీసీ సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు తేజ, రాష్ట్ర బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పార్కుకు వదిలిన స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** పార్కు కోసం వదిన స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని జిల్లా పంచాయతీ కార్యాలయంలో అధికారులకు సిపిఐ నాయకులు మంగళవారం మంచి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనంతపురం రూరల్ మండలం పరిధిలోని కక్కలపల్లి కాలనీ పంచాయతీలోని ఐ జి నగర్ పక్కన ఉన్న కక్కలపల్లి గ్రామ పొలంలోని సర్వేనెంబర్ 21న 8 ఎకరముల 91 సెంట్లు ను 2007 సంవత్సరంలో లేఔట్ వేశారన్నారు. అందులో పబ్లిక్ పర్పస్ మీద పంచాయతీకి 44 సెంట్లు భూమిని వదిలారని, అక్కడ దాదాపుగా వందల కుటుంబాలు చుట్టుపక్కల కొనసాగిస్తున్నారన్నారు. అక్కడ అంగన్వాడి స్కూల్,ప్రభుత్వ ఎలిమెంటరీ పాఠశాల, కమ్యూనిటీ హాల్ లేవన్నారు. అయితే ఈ స్థలమును గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు రాజకీయ పార్టీల పేరు చెప్పి ఆక్రమించే ప్రయత్నం చేస్తుంటే, సిపిఐ కార్యకర్తలు అడ్డుకోవడం జరిగింది అన్నారు. ఈ విషయంపై గతంలో జాయింట్ కలెక్టర్గా ఉన్న ఢిల్లీ రావు ఫిర్యాదు చేయగా ఆయన వెంటనే స్పందించి ఈ స్థలం చుట్టూ కంచె వేసి పంచాయతీ స్వాధీనం చేసుకోవాల్సిందిగా అప్పటి జిల్లా పంచాయతీ అధికారి కి ఆదేశాలు ఇచ్చారన్నారు. ఆహుడా నుండి కూడా ఈ స్థలంలో పార్క్ ఏర్పాటు చేయాలని గతంలో ఆదేశాలు ఆదేశాలు ఇచ్చారన్నారు. ప్రస్తుత అధికారులు కూడా ఆ స్థలంలో కంచ వేసి పరిరక్షించాలని సిపిఐ నాయకులు కోరారు.

# వైయస్సార్ సేన జాతీయ అధ్యక్షులు జాన్ వెస్లీ ఆధ్వర్యంలో వైయస్సార్ వర్ధంతి

### జడ్పీ కార్యాలయం విగ్రహం వద్ద కొవ్వొత్తులతో ఘన నివాళులు...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి పేదల పెన్నిధి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి లేని లోటు ఎప్పటికీ ఎవరు పూడ్చలేనిదని వైయస్సార్ సేన జాతీయ అధ్యక్షులు కాంతి జాన్ వెస్లీ అన్నారు. మంగళవారం వైయస్సార్ 16వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక జడ్పీ కార్యాలయ ఆవరణంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సాయంత్రం కొవ్వొత్తులు వెలిగించి అంజలి ఘటించారు. బడుగు బలహీన, దళిత గిరిజన మైనార్టీ వర్గాల ఆశాజ్యోతి గా వైయస్సార్ చిరస్థాయిగా ఉమ్మడి తెలుగు ప్రజల హృదయాల్లో నిలిచిపోయారన్నారు. నేటి తరం రాజకీయ నాయకులకు వైయస్సార్ రాజకీయ ప్రస్థానం నిఘంటువు లాంటిది అన్నారు. ఆయన అమలు చేసిన పథకాలు నేటికీ దేశంలోనే అన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారంటే ఆయన



ముందుచూపు, పేదల పట్ల ఆయనకున్న నిబద్ధత స్పష్టమవుతుందన్నారు. అలాంటి మహా నేత మృతి చెందిన విషయం తెలియగానే వేలాదిబంది గుండెలు ఆగిపోయాయి అన్నారు. వైయస్ షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని.. రాహుల్ గాంధీని ప్రధానినిగా చూడాలన్న వైయస్సార్ కలను సాకారం చేసేందుకు వైయస్సార్ ఆశయ సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పునరంకితం కావాలని కాంతి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైయస్సార్ సేన నాయకులు నరసింహ, మున్నా, విజయ్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# దివంగత నేత వైయస్సార్ కు ఘన నివాళులర్పించిన వైకాపా నేతలు.



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలో ని వైస్సార్ సర్కిల్ వద్ద మంగళవారం వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా నాయకులు వైయస్సార్ విగ్రహానికి ఇన్చార్జి ఈరలక్కప్ప, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవిశేఖర్ రెడ్డి, రాష్ట్ర కుంచిటీ గా వక్కలిగా నాయకులు నర్సి గౌడ్,రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హేల్కూరు కాంతరాజు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మనిపల్లి నరసింహమూర్తి అదేవిధంగా ముఖ్య నాయకులు కలిసి వైయస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు.అనంతరం వారు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వైసీపీ ఇంచార్జ్ ఈర లక్కప్ప మాట్లాడుతూ, వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసిన హయంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారన్నారు.. ప్రధానంగా ఆరోగ్యశ్రీ,108 పథకాలు ఇప్పటికి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు.ఉమ్మడి రాష్ట్రంలోని పేద ప్రజలకు ఇందిరమ్మా ఇళ్లను అందించి వారిని ఆదుకున్న ఏకైక నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని వారు కొనియాడారు. పేద ప్రజలకు అండగా నిలిచి వారిని ఆదుకున్నది రాజశేఖర్ రెడ్డి అని వారు తెలిపారు. పేద ప్రజలకు ఎన్నో క్షేమ పథకాలను అందించిన రాజశేఖర్ రెడ్డి నేటికీ ప్రజల గుండెల్లో నిలిచి ఉన్నారని ఆయన సేవలు నేటికీ చిరస్మరణీయంగా నిలిచాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు రవి శేఖర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ లక్ష్మమ్మ ,జయరాజు, ఎంపీపీ కవితా సత్యనారాయణ, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు కురుబ శేషాద్రి, కన్వీనర్లు, సీనియర్ నాయకులు రేకుల కుంట హనుమంత్, అన్ని విభాగాల అధ్యక్షులు,సర్పంచులు, ఎంపీటీసీ లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్కేటింగ్ నేషనల్ ప్లేయర్ సత్కరించిన బీజేపీ నాయకులు



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణానికి చెందిన స్కేటింగ్ నేషనల్ ప్లేయర్ ఎం. ముక్తేశ్వరిని తాడిపత్రి భారతీయ జనతా పార్టీ నాయకులు సత్కరించారు. గత నెల ఆగస్టు 21న కాకినాడలో జరిగిన ఏపీ చాంపియన్షిప్ నందు చిన్నారి ముక్తేశ్వరి(8)ని పాల్గొని 1గోల్డ్ మెడల్, 2 రజత పథకాలు సాధించిన సందర్భంగా చిన్నారిని మరియు స్కేటింగ్ కోచ్ శివ ని ఘనంగా శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. చిన్నారి ముకటేశ్వరి భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించి తాడిపత్రి పట్టణ నానికి మరియు వారి తల్లి తండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు,నియోజకవర్గం కన్వీనర్ రంగనాథరెడ్డి, ఓబీసి మోర్చా జిల్లా నాయకులు చెన్నా రంగనాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు వీర భద్రయ్య, మైనార్టీ రూరల్ అధ్యక్షులు జమాల్ వలి పాల్గొన్నారు.



# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, ప్రజా హృదయ నాయకుడు డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమం మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల రూపకర్త వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను సాధించే దిశగా వైఎస్ఆర్‌సీపీ కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు దేశాయి భక్తవత్సలరెడ్డి, దేశాయి సంజీవరెడ్డి, బిఎస్ కలాం బిఎస్ నిజాం, శివరామిరెడ్డి, నరసింహారెడ్డి, చంద్రమోహన్, నారాయణరెడ్డి, కొండ్ల సుధాకర్, రమేష్ నాయక్, గొల్లవారిపల్లి రమణారెడ్డి, బయారెడ్డి, కొండకమర్ల ముస్తఫా, కరే నరేంద్రనాథ్, బండి సుబ్రహ్మణ్యం, సూర్యనారాయణ, ఎంపీటీసీ రమణ, పోరెడ్డి హరినాథ్ రెడ్డి, విజయకుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెలుగుప్ప తాండలో ఘనంగా మారెమ్మ పండగ

### ముళ్ళకంపపై నడిచి, శయనించిన పూజారి





బెలుగుప్ప, మేజర్ న్యూస్: మండల పరిధిలోని బెలుగుప్ప తాండ గ్రామంలో మారెమ్మ పండగ సందర్భంగా మంగళవారం మారెమ్మ దేవతకు పూజారి చంద్ర నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కర్ణాటకలోని గౌరసంద్రమారెమ్మ ఆలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే జాతర సందర్భంగా తాండలో కూడా ఈ పండగ నిర్వహించడం జరుగుతుంది. పండగ సందర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం పూజారి చంద్రనాయక్ పూనకం బుని గ్రామోత్సవం నిర్వహించి అనంతరము కుప్పగా(రాశిగా) పోసిన ముళ్ళకంపలపై నడిచి అనంతరము శయనించి భక్తులకు పూలను చెల్లి గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సమృద్ధిగా ఉండే విధంగా ఆశీర్వదించారు. పూజారి ఆశీర్వదిస్తే ఖచ్చితంగా మంచి జరుగుతుందని తాండ ప్రజల నమ్మకం.

## బస్సు, లారీ ఢీ... తృటిలో తప్పిన పెను ప్రమాదం






కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గరుడాపురం వద్ద మంగళవారం ఉదయం 10గంటల సమయంలో కళ్యాణదుర్గం నుండి హేమావతి కి వెళుతున్న బస్సును ప్రమాదవశాత్తు సిమెంట్ లోడుతో వెళ్తున్న లారీ ఢీ కొట్టింది. ఇద్దరు డ్రైవర్లు అప్రమత్తంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. బస్సు ఎక్కేముందు భాగం కొద్దిగా దెబ్బతినింది. ఈ ఘటన జరగడంతో ప్రయాణికులలో కొద్దిగా ఆందోళన నెలకొంది.



## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

### కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే జేసీ

తాడిపత్రి, మేజర్ న్యూస్: ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు తాడిపత్రి పట్టణంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి, పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రజల దీవెనలతో ఆయన నిండు నూరేళ్లు ఆ భగవంతుని దీవెనలు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. మరెన్నో విజయ శిఖరాలను అందుకోవాలి. రాష్ట్రాభివృద్ధి,పాలనలో మీ సహకారం మరువ లేనిది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న జనసేన నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.





## కదిరిలో వినాయక విగ్రహాల ఊరేగింపును పరిశీలించిన జిల్లా ఎస్పీ

### గణేష్ ఊరే గింపు సందర్భంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోండి - జిల్లా ఎస్పీ వి. రత్న

శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : కదిరి పట్టణంలో వినాయక నిమజ్జన శోభాయాత్ర కార్య క్రమాలను జిల్లా ఎస్పీ వి.రత్న స్వయంగా పర్యవేక్షించారు. పట్టణంలోని మంగ ళవారం జిల్లా ఎస్పీ పర్యటించి ప్రధాన కూడళ్లు, నిమజ్జన ప్రదేశాలను పరిశీ లించారు. తేరు బజారు, మసీదు ప్రాంతాలలో పర్య టించారు. వినాయక నిమజ్జన కార్యక్రమం లో భాగంగా వినాయక ప్రతిమలకు నిమజ్జనం చేపట్టారు. శోభయాత్ర జరిగే ప్రాంతాలలో బందోబస్తు ఏర్పాట్లు నిమజ్జనం పాయిం ట్లను సందర్శించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. తీసు కోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్లోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ద్వారా నిమజ్జన శోభయాత్ర ఊరేగింపు కార్య క్రమాలు ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. డ్రోన్ల ద్వారా నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడా లన్నారు. నిమజ్జనం సందర్భంగా డిఎస్పి లు ,సిఐలు ,ఎస్సైలు తోపాటు ఏపీ ఎస్పి ప్లాటున్ బలగాల తో పటిష్టమైన బందోబస్తు చేపట్టారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిమజ్జన కార్యక్ర మాలు పూర్తి అయ్యే వరకు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. ఎటువంటి సంఘటనలో తలెత్త కుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా ఎస్పీ గారి తో పాటు డి.ఎస్.పి లు శివ నారాయణ స్వామి, హేమంత్ కుమార్, ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు , కదిరి పట్టణ, రూరల్ సీఐలు డివి నారాయణరెడ్డి, నాగేంద్ర ప్రసాద్, నిరంజన్ రెడ్డి తో పాటు జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, ఏఎస్ఐలు హెడ్ కానిస్టేబుళ్లు, హోంగార్డులు, మహిళా పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు బందోబస్తు పాల్గొనడం జరిగింది.





## వ్యవసాయం సులభంతరం కోసం సబ్సిడీ డ్రోన్లు



యాడికి, మేజర్ న్యూస్: వ్యవసాయని సులభంత్రం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సబ్సిడీపై డ్రోన్లను అందిస్తున్నారని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన యాడికి మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో అధికారులతో కలిసి మంగళవారం సబ్సిడీ డ్రోన్ ప్రారంభించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం రైతుకు డ్రోన్ యొక్క ఉపయోగాన్ని ఆపరేటర్ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, వ్యవసాయ, మండల అధికారి పాల్గొన్నారు.

## దివంగత మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

### సందర్భంగా వై ఎస్ ఆర్ సి పి లీగల్ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు బడా నారాయణ రెడ్డి సహ న్యాయవాదులతో కలిసి జిల్లా పరిషత్ కార్యాలయం లో ఉన్న రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు.



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : ఈ సందర్భంగా, నారాయణ రెడ్డి. మాట్లాడుతూ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకు చేసిన సేవలు కొనియాడారు. ఆయన ఆశయాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆర్ నారాయణ రెడ్డి, సురేంద్రాచారి, ఎల్ ప్రభాకర్ రెడ్డి, షేక్షావలి, శ్రీనివాసులు, ఖాసీం తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు..

### నిరాశ్రయులకు దుప్పట్లు, ఆహారం పంపిణీ చేసిన జయరామిరెడ్డి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించు కొని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా మంగళవారం రాత్రి అనంతపురం నగర పురవీధుల్లో కలయ తిరుగుతూ నిరాశ్రయుల వద్దకు వెళ్లి వారికి దుప్పట్లు ఆహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మెరుగు శ్రీనివాస్, ఆడవాల మంజునాథ్, భవాని నగర్ సాయి, ప్రవీణ్ కుమార్, సోహెబ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ నార్పల మండలం నూతన కార్యవర్గం ఎన్నిక




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఏపీటీఎఫ్ నార్పల మండలం నూతన అధ్యక్షులుగా జి. హనుమంతు ప్రధాన కార్యదర్శిగా శివారెడ్డి గౌరవ అధ్యక్షలుగా సుధాకర్ గౌరవ సలహాదారులుగా వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాయల వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి శ్రీ బి నర్సింహులు. ఎన్నికల అధికారులు సర్దార్ వలి వెంకట రమణ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వన్నప్ప సీనియర్ నాయకులు వేణుగోపాల్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు ఎల్లప్ప జిల్లా కౌన్సిలర్స్ నాగభూషణ రంగప్ప ఉపాధ్యక్షులు నాగేంద్ర ఉజ్జినప్ప రాజు కార్యదర్శులు కోదండరాం శివయ్య . రవి ఆడిట్ కమిటీ సభ్యులు సూర్య ప్రకాష్ గుప్తా కిషోర్ కుమార్ తదితర ఏపీటీఎఫ్ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలు వెంటనే పంపిణీ చేయాలి

## - ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలో వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయని.. ప్రభుత్వం వెంటనే రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున డిమాండ్ చేశారు.రైతాంగ కోర్కెల దినం సంధర్బంగా అనంతపురం రూరల్ మండలం సోములదొడ్డి గ్రామంలో ఏపి రైతుసంఘము జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రైతు సంఘం జెండాను జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర పాలక ప్రభుత్వాలు రైతుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. పాలకులు అధికారంలోకి రాకముందు రైతే రాజు రైతు లేనిదే రాజ్యము లేదని గొప్ప పలకడం అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన మాటలన్ని ఆవిరి నీటి మూటలుగా మారుతున్నాయన్నారు. రైతులు ప్రతిసంవత్సరము అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యల వైపు మల్లుతున్నారని,ప్రతి సంవత్సరం సాగు విస్తీర్ణం కూడా తగ్గిపోతొందన్నారు. ప్రత్యామ్మయ విత్తనాలు రైతులకు ఉచితంగా అందించాలి,యూరియా



రైతులకుఅందుబాటులోఉంచాలన్నారు. యం.యస్. స్వామినాథన్ కమీషన్ సిఫార్సుల ప్రకారం సమగ్ర పంటల ఉత్పత్తి వ్యయం సి2ం50కు మద్దతు ధరల చట్టం అమలుచేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విధ్యుత్ చట్టం 2022ను ఉపసంహరించాలని, రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్ మోటార్లకు, స్మార్ట్ మీటర్లు బిగించే పక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల వాగ్దానంగా ప్రకటించిన ప్రతి రైతుకు రూ. 20 వేలు సాగు సాయం తక్షణం అందించాలని,నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు చేపట్టేలా చట్టం రూపొందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎం రమేష్, జి శ్రీకాంత్, జి నరేష్, జి దుర్గాప్రసాద్, రెడ్డప్ప ,నరసింహులు ,రాము, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.



# లేపాక్షిలో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణంలో హిందూపురం జనసేన పార్టీ ఇన్చార్జి ఆకుల ఉమేష్, మండల అధ్యక్షుడు బాలాజీ గౌడ్, నాయకులు లోకేష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సంద ర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. స్థానిక ప్రాథమిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జన్మదిన సందర్భంగా గర్భవ తులకు పండ్లు, పలహారాలు అందించారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయ కులు ఇతరులు పాల్గొన్నారు.



# వైయస్సార్ కు ఘన నివాళులర్పించిన వైసిపి నాయకులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల కేంద్రంలో వైయస్సార్ సర్కిల్ నందు 16వ వైయస్సార్ వర్ధంతి సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి మండల వైయస్సార్సీపి మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ ను స్మరిస్తూ జోహార్ వైయస్సార్ అమరహే వైయస్సార్ అంటూ వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సీపీ నాయకులు మాట్లాడుతూ ప్రజలకు పలుసంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అందించి,ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, అలాంటి పరిపాలన అందించిన మహనీయుడు మన మధ్య లేకపోవడం దురదృష్టకరమన్నారు. వైయస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, ఇలాంటివి ఎన్నో పథకాలు ప్రజల్లో నిలిచిపోయాయి అని అన్నారు. వైయస్సార్ కు నివాళిలు అర్పించిన వారిలో రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు శివలింగప్ప, నక్కలపల్లి సర్పంచ్ రామిరెడ్డి మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు వెంకటేశులు, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పూల ప్రసాద్, బీసీ సెల్ నాయకులు పాతన్న, పాలు తిప్పేస్వామి, నక్కలపల్లి గోవింద్ రెడ్డి, జగన్ రెడ్డి, ఎర్రగుడి నరిగన్న, అంగడి ఎర్రి స్వామి, ఆవులన్న శ్రీనివాసులు, కిషోర్, మాల తిప్పే స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా మంగళవారం జనసేన మండల ప్రధాన కార్య దర్శి కొండబోయన సతీష్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడు కలు ఘనంగా నిర్వ హించారు. మండలం లోని కొండకమర్ల గ్రామ సచివాలయ ఆవర ణంలో జరిగిన జన్మదిన కార్యక్ర మానికి జనసేన నియో జకవర్గ అధ్యక్షులు పత్తి చంద్రశేఖర్ హాజరై కేకులు కట్ చేశారు. ఈ సంద ర్భంగా జనసేన మండల ప్రధాన కార్యదర్శి కొండబో యిన సతీష్ సొంత ఖర్చులతో దాదాపు 20 మంది పారిశుధ్య కార్మికులకు, పేదలకు చీరలు బట్టలు పంచడమే కాకుండా పారిశుద్ధ కార్మికులు దుశ్శాలతో సన్మా నించారు. అనంతరం డబురువారిపల్లి ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకములతో పాటు పెన్నులు ఇతర విద్యాసామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో గంగరాజు పి బాబ్జాన్, షాను, వెంకీ, శివ, శీనా, బాబు, ప్రసాద్, తెలుగుదేశం పార్టీ ఆర్.ఎం.పి జాకీర్, జయచంద్ర రెడ్డి, శీనా, తదిత రులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో కొలువున్న నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి

## మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మన మధ్య లేకపోయినా ప్రజల గుండెల్లో నేటికీ బ్రతికే ఉన్నాడని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి అన్నారు. దివంగత రాజశేఖరరెడ్డి16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కనేకల్ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులర్పించారు. జోహార్ వైయస్ఆర్ జోహార్ వైయస్ఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ పార్టీలు బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల గుండే చప్పుడలను పాదయాత్ర చేసి స్వయంగా తెలుసుకుని ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రంలోనే కాక దేశములోనే అత్యంత పేద ప్రజలకు ఉపయోగపడే పథకాలను ప్రవేశపెట్టారు. ఆనాడు ప్రవేశపెట్టిన పథకాలు ఏవైతే ఉన్నాయో ఆరోగ్యశ్రీ పథకం అయితే నేమి 108 అయితేనేమి ఫీజు రియంబర్స్మెంట్ అయితేనేమి అరుణ మాఫీ అయితేనేమి ప్రజల గుండెల్లో నేటికి ఎంతగానో స్మరింప చేస్తున్నారన్నారు. ఆయన ఆశయాలతో అడుగుజాడలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరూ కార్యకర్తలు ప్రజలు అందరూ సైనికులుగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలేరి రాజగోపాల్ రెడ్డి, మారంపల్లి మారెన్న, ఆది సద్గురు, చంద్రశేఖర్ రెడ్డి, రచ్చు మర్రి, హళ్లి నాగరాజు, నాగిరెడ్డి, ఉషారాణి, పద్మావతి, కేశవరెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు గుంతకల్లులో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం జనసేన పార్టీ మండల అధ్యక్షులు కురుబ పురుషోత్తం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా హనుమాన్ సర్కిల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, ముఖ్య అతిథిగా హాజరైన గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తమ్ముడు నారాయణస్వామిచే దివ్యాంగ విద్యార్థులకు నోట్బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయ బాధ్యుడు వాసగిరి మణికంఠ, పట్టణ అధ్యక్షుడు బండి శేఖర్, మైనార్టీ నాయకులు గౌస్ ఫిరోజ్, భాష, సమీర్, సాహుల్, ఇస్మాయిల్, మెగా అభిమాని పండు, జనసేన కార్యకర్తలు కళ్యాణ్, లోకేష్, శీను, నితిన్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఎన్ డి ఏ కూటమి నాయకులు, వీరమహిళలు మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.

# ఎమ్మెల్యే సురేంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన ఎగువతాండ గ్రామస్తులు

## మారెమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

## సేవాలాల్ మహారాజుకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎగుపల్లి తాండ గ్రామస్తులు, ప్రజలు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు. పిటిఆర్ పల్లి ఎగువ తండాలో మారెమ్మ పండుగ జాతరలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ మారమ్మ జాతరలో పాల్గొనడం, ఇదే గ్రామంలో లంబాడి కుల దైవమైన సేవాలాల్ మహారాజ్ ఆలయంలో పూజలు నిర్వహించడం నా పూర్వజిత సుకృతంగా భావిస్తున్నానన్నారు. ఈ గ్రామ ప్రజలు పార్టీలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో దేవి మాతను ఊరేగించి, పూర్వీకుల ఏర్పాటుచేసిన విధంగా పండుగను నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. అనంతరం ఎగువ పల్లి తాండ గ్రామస్తులతో ఈ గ్రామంలో నెలకొన్న సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకోరావాలని, ఎలాంటి సమస్య నైనా పరిష్కరించడం నా బాధ్యతని ఎమ్మెల్యే సురేంద్రబాబు స్థానికులకు హామీ ఇచ్చారు. అనంతరం వెంకటేష్ నాయక్ ఇంటిలో విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యాడ్ చైర్మన్ లక్ష్మీదేవి, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ వైపి రమేష్, కన్వీనర్లు శర్మస్ వలి, గోళ్ళ వెంకటేష్, వెంకటేష్, అనిల్, టిడిపి నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయాలన్ని తనిఖీ చేసిన జడ్పీ చైర్మన్



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయాన్ని మంగళవారం జడ్పీ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ ఆకస్మికంగా తనఖీ చేసి ఉద్యోగుల పనితీరును, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఉద్యోగస్తులతో మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి యొక్క సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మారుతమ్మ ఆంజనేయులు, టౌన్ కన్వీనర్ సుధీర్, వైకాపా నాయకులు, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

# బొప్పాయి పంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**డాక్టర్ వినోద్ కుమార్, వి. ఐఏఎస**



కూడేరు మేజర్ న్యూస్ :.కూడేరు మండలం కమ్మూరు గ్రామశివారులోఉన్నబొప్పాయి పంట తోటను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి.ఐఏఎస్ ఉద్యాన శాఖ అధికారులతో కలిసి మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా వర్షంలోనే 8 ఎకరాలలో సాగు చేసిన బొప్పాయి పంట తోటను సందర్శించి బొప్పాయి మార్కెటింగ్ విషయాలతో పాటు పంట సాగు చేసిన రైతుల ప్రస్తుత ఆర్థిక వాస్తవ స్థితిగతుల గురించి రైతులతో జిల్లాకలెక్టర్ అడిగితెలుసుకున్నారు. ముఖ్యంగా ఓబయ్య అనే రైతు సాగు చేసిన బొప్పాయి పంట ధర రేటు తక్కువగా ఉండడానికి కారణాలను తెలపాలన్నారు.ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ అన్నిచోట్ల వర్షాల ప్రభావం అధికంగా ఉండడం వల్ల వ్యాపారులు బొప్పాయి కొనుగోలు చేయడం లేదని అలాగే ఉత్పత్తి కూడా ఎక్కువగా ఉన్న కారణంగా ఆశించిన మేరకు ధర రేటు లభించడం లేదని రైతు ఓబయ్య కలెక్టర్ కు తెలిపారు. సీజన్ సమయంలో ఢిల్లీ ఆగ్రా కలకత్తా బొంబాయి చెన్నై వరకు కూడా మార్కెటింగ్ సదుపాయాలు ఉండేవని ప్రస్తుతం వర్షాకాలంలో ఈ పంట రైతులు నష్టపోవాల్సి వస్తున్నదని రైతు ఓబయ్య ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై జిల్లాకలెక్టర్ స్పందిస్తూ బొప్పాయి పంట సాగుకు మంచి మార్కెట్ సౌకర్యం కల్పించేవిధంగాప్రత్యామ్నాయ చర్యలను ప్రణాళికాబద్ధంగా తీసుకుంటామని అన్ని విధాల ప్రభుత్వపరంగాఆదుకునే విధంగా తనవంతుగా కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ఆ రైతుకుఆత్మవిశ్వాసం కల్పించి భరోసా ఇచ్చారు. అనంతరం ఉద్యాన శాఖ అధికారులతో త్వరలో ఈ విషయమై సమావేశం నిర్వహించి తగు చర్యలు తీసుకునే విధంగా నిర్ణయిస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ రఘునాథ్ రెడ్డి, ఏపీ డి ధనుంజయ, మండల తాసిల్దార్ మహబూబ్ బాషా, ఎంపీడీవో కుల్లాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాల బాబుకు స్థానిక ఎన్నికల్లో బుద్ధిచెప్పాలి

**బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీలో మెట్టు పిలుపు**



రాయదుర్గం, మేజర్ న్యూస్: అబద్దాలు చెప్పి , వంచనతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి ప్రభుత్వానికి రాబోవు స్థానిక ఎన్నికల్లో బుద్ది చెప్పడానికి ప్రజలు సిద్దంగా ఉండాలని వైఎస్సార్సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. పట్టణంలోని 27, 28 వ వార్డుల్లో మంగళవారం సాయంత్రం బాబు ష్యూరిటీ .. మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అని చెప్పిన చంద్రబాబు కూటమి ప్రభుత్వం హామీల అమలులో ఘోరంగా వైఫల్యం చెందందని ఆరోపించారు. రాయదుర్గం కూడా అభివృద్దిలో కుంటుపడిందని విమర్శించారు. 25 ఏళ్ల వరకు తాగునీటి కొరత ఉండదని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రగల్బాలు పలికారని, ఆయన చెప్పిన వారానికే నీటి సమస్యలతో ప్రజలు సతమతం అయ్యారని దెప్పి పొడిచారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న సమయంలో ఆసుపత్రిలో సిబ్బంది కొరతతో సరైన వైద్యం అందక ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధకారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా రాయదుర్గంలో ఏమి అభివృద్ధి చేశారో ఎమ్మెల్యే తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప, రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి పొరాళు శివకుమార్, వార్డు కౌన్సిలర్లు లుబ్నా గజాల, పొరాళు గోవిందరాజులు, నిజాముద్దీన్, టౌన్ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, గోనబావి శర్మస్, కొండాపురం బషీర్, ఇతర వార్డుల కౌన్సిలర్లు శారద, లావణ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ వింగ్ నాయకులు పాల్గొన్నారు.

# దళితుల భూములకు రక్షణ కల్పించండి..

**ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ డిమాండ్...**

కూడేరు మేజర్ న్యూస్:– కూడేరు మండల పరిధిలో దళితుల భూములపై కొంతమంది అగ్రకులాలకు చెందిన వారు భూసాములు దళితుల భూములు ఎన్నో సంవత్సరాలుగా భూమి సాగులో ఉంటూ ఉండగా కొంతమంది భూస్వాములు దౌర్జన్యపరులు దళితుల భూములు లాక్కోవాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని, ఎం ఆర్ పి ఎస్ అనంతపురం జిల్లా ఇన్చార్జ్ ముమ్మిడి వరపు చిన్న సుబ్బారావు, ఆదేశాల మేరకు కూడేరు మండలం నందు ఎక్కువగా దళిత భూముల పై సమస్యలు జరుగుతున్నాయని తెలియజేయడముతో మంగళవారం కూడేరు మండల తాసిల్దార్ కార్యాలయమునకు రావడం జరిగిందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరి గోపాల్ విలేకరులకు తెలియజేశారు. మండల తాసిల్దార్ కార్యాలయంలో అధికారులు ఎవ్వరూ అందుబాటులో లేకపోవడంతో వారు ఆవేదన చెందారు, దళితుల సమస్యలపై అధికారులకు తెలియజేస్తామని వస్తే అధికారుల అందుబాటులో లేకపోవడం మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇక్కడ అధికారులు తీరని బట్టి తెలుస్తుందనిఅన్నారు.ఈవిషయంలో రెవెన్యూ అధికారులు దళితులు భూములకు రక్షణ కల్పించే విషయంలో నిర్లక్ష్యం తగదని ఇది ఇలాగే కొనసాగితే వచ్చే సోమవారం8 తేదీనాడు ఎం.ఆర్.పి.ఎస్ కూడేరు మండల కమిటీఆధ్వర్యంలో ఎం ఆర్ ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు తెలియజేశారు.ఈకార్యక్రమంలో జిల్లాఅధ్యక్షులుహరిగోపాల్ మాదిగ,మండల అధ్యక్షులు విజయ్ భాస్కర్ మాదిగ, సింగనమలమండలఅధ్యక్షుడు రామాంజనేయులు, ఎం ఎస్ పి ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ కూడేరు రాజుమాదిగ, సింగనమల నియోజకవర్గం కన్వీనర్ చిన్న జలాలపురం ఓబులేసు మాదిగ కూడేరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్ మాదిగ.సీనియర్ నాయకులు కరట్లపల్లి రామాంజనేయులు,కూడేరు లక్ష్మన్న.వన్నూరు స్వామి సత్యమయ్య.కరట్లపల్లి విజయ్ కుమార్.రాయదుర్గం నియోజకవర్గం అధ్యక్షులు గలగల శ్రీనుమాదిగ.గుమ్మగట్ట మండల గౌరవ అధ్యక్షులు గలగలరాజుమాదిగ.రాయదుర్గం యువసేన నాయకుడు సవారప్ప మాదిగ.భూమి బాధితులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## తాడిమర్రిలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి



తాడిమర్రి, మేజర్ న్యూస్ : దేశ చరిత్రలోనే సంక్షేమానికి సరికొత్త నిర్వచనం ఇచ్చిన పాలకుడు ప్రజా అవసరాలే పాలనకు ప్రధాన అంశాలు అని చాటి చెప్పిన ప్రజానాయకుడు వైయస్సార్ అని వైకాపా నాయకులు అన్నారు వైస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని తాడిమర్రిలో మంగళవారం బస్టాప్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు వైయస్సార్ జోహార్ అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షుడు విజయ భాస్కర్ రెడ్డి, బేల్దారి రామాంజనేయులు, శివంపల్లి సాయినాథ్ రెడ్డి, అగ్రహారం సన్నప్పయ్య మాజీ కోఆప్షన్ సభ్యులు భాష, వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పలు గ్రామాల నుంచి వచ్చి పాల్గొన్నారు

## జేఎన్టీయూలో ఇంటర్నల్ హేక్తాన్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురము జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్సు విభాగంలో ఆంధ్ర ప్రదేశ్ హైయ్యర్ ఎద్యుకేషన్ అమరావతి క్వాంటమ్ వ్యాలి హేక్తాన్ లో భాగంగా మంగళవారం ఇంటర్నల్ హేక్తాన్ డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జేఎన్టీయూ పరిధిలోని అన్ని కళాశాలలలో ఇంటర్నల్ హేక్తాన్ జరిగాయి. జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఎనిమిది టీం లు పాల్గొనగా, అందులో టాప్ 5 టీం లు ను గుర్తించి అమరావతి క్వాంటం వ్యాలి హేక్తాన్ వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయగా, అందులో నుంచి కళాశాల నుండి టాప్ 2 టీమ్స్ సెమి ఫైనల్ వెల్లుతాయని డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. రీజన్ కు సంబంధించి సెమి ఫైనల్ అనంతపురంలో జరుగుతాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆచార్య సి. శోభా బిందు , ఆచార్య ఎ.పి. శివ కుమార్ , ఆచార్య కే. మాధవి , హెచ్ ఓ డి ఆచార్య కే. ఎఫ్. భారతి , డాక్టర్ ఆర్. రాజశేఖర్ , డాక్టర్ బి. ఓంప్రకాశ్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



తనకల్లు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏటిగడ్డ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో అభిమానులు, జనసేన కార్యకర్తలతో కొక్కంటి క్రాస్ వద్ద కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రజలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొని పవన్ కళ్యాణ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తనకల్లు 30 పడకల ఆసుపత్రిలో రోగులకు పాలు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారునియోజవర్గం జనసేన నాయకులు కొట్టు అశ్వర్థ కుమార్ మాట్లాడుతూ, "ప్రజా సేవలో పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ ముందుంటారు. రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి నిరంతరం కృషి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ కేవీ రమణ, సోంపాలెం నాగభూషణం, ముని కుమార్, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోగులకు కాలం చెల్లిన మందులను ఇవ్వకండి



అనంతపురం, మేజర్ న్యూస్, నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న ఫార్మసీ విభాగాన్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఫార్మసీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మొహమ్మద్ గౌస్ మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఫార్మసీ సిబ్బందికి సూచనలు చేశారు. కాలం చెల్లిన మందులను ఎలాంటి పరిస్థితులలోను రోగులకు అందించరాదన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రగ్ అందించే సమయంలో తప్పనిసరిగా ఎక్స్పైరీ డేట్ చూసుకోవాలన్నారు. సంబంధిత వైద్యులు రాసిన చీటీల ఆధారంగా వారికి మందులను అందించాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న స్టాక్ కొనుగోలు చేయాల్సిన మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు నివేదికలో అందిస్తే మందులను కొనుగోలు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. మందుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో రిజిస్టర్ చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ సిబ్బంది సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

**తాడిపత్రి,మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలోని హజరత్ సిద్ధిఖ్ భాషా దర్గా నందు ప్రవక్త సల్లల్లాహు అలైహి సల్లం గారి 15వందల సంవత్సరాల జన్మదినాన్ని పురస్కరించుకొని, మిలాద్ ఉన్ నబీ పండుగ శుభ సందర్భంగా ఫ్రెండ్స్ సహారా సొసైటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 4న గురువారం, ఉదయం 9గం ల నుండి సా4 గం వరకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరు పాల్గొని ఈ రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాము. రక్తదానం చేయాలనుకునేవారు మీ యొక్క వివరాలు ఈ కింది నెంబర్లకు సంప్రదించగలరు. 9908052610, 9885064595, 9030496400, 7032551237, 7075732868, 9493847862, 9652292173.

## ముల్లోలపల్లిలో రైతు ఆత్మహత్య

### రూ.18 లక్షల అప్పుల భారం భరించలేక జీవితాన్ని ముగించిన భీమన్న



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ముల్లోలపల్లి చెందిన మేకల భీమన్న (48) అప్పుల బాధతో ఆత్మ హత్య పాల్పడ్డాడు. ఎస్ఐ గోపి తెలిపిన వివరాల మేరకు సోమవారం ఇంటి నుండి వెళ్లి తిరిగి రాకపోవడంతో మంగళ వారం మధ్యా హ్నాం మండ్లిపల్లి సమీపంలోపెద్ద బండరాయిపై మృతి చెంది పడి ఉండడంతో పాటు అక్కడ మద్యం, పురుగుల మందు సీసాలు పడి ఉండడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకొని ఉంటాడని తెలిసింది మృతుడికి పంటలు పండక ఆర్థిక ఇబ్బందులతో దాదా రూ.18 లక్షల అప్పులు ఉన్నాయని వాటిని తీర్చలేకే ఆత్మహత్యకు పాల్పడినట్లు బంధువులు తెలిపారు. వీటిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపి తెలిపారు.

## ఘనంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### మండల కన్వీనర్ నగేష్, వాటర్ ప్లాంట్ శివ.



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండల పరిధిలోని ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ గౌతమ్ ఆదేశాల మేరకు కూడేరు మండల జనసేన పార్టీ మండల కన్వీనర్ నగేష్, ప్రధాన కార్యదర్శి వాటర్ ప్లాంట్ శివ ఆధ్వర్యంలో జనసేన పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి,అటవీ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన నాయకులుమండలవ్యాప్తంగాఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అతి తక్కువ కాలంలోనే జనసేన పార్టీని స్థాపించి జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో అఖండ మెజార్టీతో జనసేన పార్టీ ఎమ్మెల్యేలు గెలవడం జరిగిందని, కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్డీఏ కుటిమిలో భాగస్వామ్యంగా మా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పదవి బాధ్యతలు చేపట్టడం ఎంతో హర్షించితగ్గ విషయమని వారు సంతోషాన్ని వెలిబుచ్చారు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎన్డీఏ కూటిమిలో భాగస్వామ్యంగా రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడుగుజాడలలో నడుస్తూ జనసేన పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం దిశగా జరుగుతుందని అన్నారు,ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం శుభాకాంక్షలు సందర్భంగా తిమ్మాపురం, కరుట్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయము నందు కేక్ కట్ చేసి స్వీట్లు పంచడం జరిగినది, అలాగే కరుట్లపల్లి పాఠశాల యందు, ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్లకు ఇరువైపులామొక్కలునాటడం జరిగినది. ఈకార్యక్రమంలో జనసేనపార్టీమండల కన్వీనర్ నగేష్, ప్రధాన కార్యదర్శి కూడేరు వాటర్ ప్లాంట్ శివ,ఉపాధ్యక్షులు, జి.సాయికుమార్ తలుపూరు శివ, కొమ్మల మహేష్, సుధాకర్, నవనీత్, సుజిత్ జనసైనికులు, ప్రభుత్వ అధికారులుప్రజలుపాల్గొన్నారు.






## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్లు సీజ్

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం నాయనపల్లి క్రాస్ వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లను అదుపులోకి తీసుకున్నట్లు శింగనమల సీఐ కౌలుట్లయ్య, ఎస్సై విజయ్ కుమార్ తెలియజేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఉల్లికల్లు రహదారి నుంచి వస్తున్న ఒక టిప్పర్ మరియు తాడిపత్రి వైపు నుంచి వస్తున్న మరో టిప్పర్ ని సీజ్ చేసి శింగనమల పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శింగనమల మండలంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.





## శ్రీకృష్ణదేవరాయ ఔషధ కళాశాలలో స్వచ్ఛత కార్యక్రమం

### ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వ్యర్థాలు, పిచ్చి మొక్కల తొలగింపు

**అనంతపురము మేజర్ న్యూస్ :** శ్రీ కృష్ణ దేవరాయ విశ్వ విద్యాలయం ఔషధ కళాశాలలో స్వచ్ఛత కార్యక్రమం యన్ ఎస్ ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో మెడిసినల్ గార్డెన్ లో ఉన్న ప్లాస్టిక్, వ్యర్థాలను, పిచ్చి మొక్కలను ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తొలగించి... పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు. సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. జి. సోమశేఖర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛత కార్యక్రమాలు ప్రవేశపెట్టాయని, ప్రతి ఒక్క విద్యార్థి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలన్నారు. రోజురోజుకీ పర్యావరణ కాలుష్యం పెరిగిపోతుందని... వీటిని నియంత్రించడానికి స్వచ్ఛత కార్యక్రమం ఎంతో దోహద పడుతుందన్నారు.విద్యార్థులతో ఇలాంటి స్వచత పనులు చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులందరూ కలసి స్వచ్ఛత సేవా కార్యక్రమంతో కళాశాల ఆవరణం శుభ్రంగా మారిందని ప్రిన్సిపల్ తెలియజేశారు.